

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

3
గుంటూరు జిల్లా వార్తలు
శుక్రవారం 5 సెప్టెంబరు 2025

69 పంచాయతీలకు విలీన గ్రహణం

కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులను రాష్ట్రప్రభుత్వం బుధవారం పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. అయితే ఉమ్మడి జిల్లాల్లో 69 పంచాయతీలకు ఆ నిధులు జమ కాలేదు. ఆయా పంచా యతీల లో ఎన్నికలు జరగకపో వడంతో కేంద్రప్రభుత్వం నిధులను నిలిపివేసింది. ఆ పంచాయతీలకు రెండు విడతల్లో ఒక్క రూపాయీ జమ కాలేదు. ఒక్కో పంచాయతీ రూ. లక్షల్లో నిధులను కోల్పోయింది. ఫలితంగా ప్రగతి మాట ఎలా ఉన్నా కనీసం పారిశుధ్య పనులు నిర్వహించలేని దుస్థితి ఆయా పంచాయతీల్లో నెలకొంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎన్నికలు జరగని పంచాయతీలు రెండు విడతల్లో దాదాపు రూ. 7.5 కోట్ల వరకు నిధులను కోల్పోయాయి.



- నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులు
- ఎన్నికలు జరగక పోవడంతో నిలిపివేత
- ఒక్కో పంచాయతీకి రూ. లక్షల్లో చేజారిన నిధులు

చేజారిన రూ.7.5 కోట్ల నిధులు



రావిపాడు పంచాయతీ కార్యాలయం

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

జనాభా ప్రాతిపదికన ఆర్థిక సంఘం నిధులను కేంద్రప్రభుత్వం స్థానిక సంస్థలకు విడుదల చేస్తుంది. పాలక వర్గాలు ఉంటేనే నిధులు విడుదల చేయాలన్న నిబంధన విధించింది. ఆర్థిక సంఘం నిధులను తాగునీటి సరఫరాకు, పారిశుధ్య పనులకు ఎక్కువ శాతం కేటాయిస్తారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయా పంచాయతీలను మునిసిపాలిటీల్లో విలీనం చేశారు. ఈ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదు. అధికార బలంతో వైసీపీ నేతలు అధికారులపై ఒత్తిడి తెచ్చి వారికి అనుకూలంగా ఆయా పంచాయతీలను మునిసిపాలిటీల్లో విలీనం చేశారు. నరసరావుపేట మునిసిపాలిటీలో ఇసప్పాలెం, లింగంగుంట్ల, యలమందల, రావిపాడు, కేసానుపల్లి పంచాయతీల పరిధిలోని కొంత ప్రాంతాన్ని విలీనం చేయగా.. పొన్నూరు మునిసిపాలిటీలో చింతలపూడి, కసుక్రరు, కట్టింపూడి, ఆలూరు, పెద ఇటికంపాడు, వడ్డెముక్కల పంచాయతీలను విలీనం చేశారు. బాపట్ల మునిసిపాలిటీలో అడవి, అడవివారిపాలెం, (మిగతా 4వ పేజీలో)

అయా పంచాయతీలకు అధికారుల ఏలుబడి కొనసాగుతుండటంతో ప్రజా సమస్యలు పరి ష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయి. గత ఏడాది అక్టోబరులో 15వ ఆర్థికసంఘం నిధులు పంచాయతీలకు జమ అయ్యాయి. రెండో విడత నిధులు బుధవారం విడుదలయ్యాయి. ఈ రెండు విడతల్లో అయా పంచాయతీల్లో జనాభా ప్రాతిపదికన సూమారు 7.5 కోట్లు ఆర్థిక సంఘం నిధులు కోల్పోయినట్లు అధికారుల అంచనా వేశారు. ఈ నిధులు సమకూరి ఉంటే అయా పంచాయతీల్లో చాలా వరకు రహదారులు, కాలు వలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉండేది. ఎన్నికలు నిర్వహించక పోవడం పంచాయతీల ఆర్థిక అవకాశాలను దెబ్బతిసింది.



శిబిరంలో పరీక్షల వివరాలు పరిశీలిస్తున్న కమిషనర్ వీరపాండియన్

తురకపాలెం ఘటనకు.. కారణాలు తెలుసుకుంటాం

- బ్యాక్టీరియా కారణమా? కాదా? అనేది నిర్ధారిస్తాం
- గ్రామంలో అనుమానితులకు బ్లడ్ కల్చర్ పరీక్షలు
- బాధితుల కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటాం
- వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్ వెల్లడి

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాల నమోదుకు చర్యలు చేపడతాని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ తెలిపారు. తురకపాలెంలో ఇటీవల నమోదైన మరణాలకు దారితీసిన కారణాలను పరిశీలించడానికి కమిషనర్ వీర పాండియన్, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, ఎమ్మెల్యే రామాంజనేయులు, డీఎంహెచ్‌వో డాక్టర్ కే విజయలక్ష్మీ తదితరులతో కలసి గురువారం గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను పరీక్షల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ విలేకర్లతో మాట్లాడుతూ తురకపాలెం ఘటనపై కలెక్టర్ అధ్వర్యంలో ప్రతి రోజూ సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ మరణాలకు సంబంధించి నిపుణుల బృందం ఇప్పటికే ప్రాథమిక నివేదిక అందజేసినట్లు వివరించారు. గ్రామస్తులు మెలియోయిడోసిస్ జ్వరాల వల్ల మృతి చెందారా? లేక ఇతర దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా మరణించారా అనే విషయం రక్త నమూనాల పరీక్షల నివేదిక అనంతరం విశ్లేషించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని వెల్లడించారు. గ్రామంలో 12 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరి నుండి రక్త, మూత్ర నమూనాలను తీసుకుని 45 రకాల వైద్యపరీక్షలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. జ్వర బాధితులకు బ్లడ్ కల్చర్ పరీక్షలు చేస్తున్నామని, ఇప్పటి వరకు 32 మందికి బ్లడ్ కల్చర్‌కి శాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు. ఇందుకు కోసం 14 మందితో ల్యాబ్ టెక్నీషియన్స్ బృందాన్ని నియమించిట్లు వివరించారు. కల్చర్ టెస్ట్ రిపోర్ట్‌కు 72 గంటలు పడుతుందన్నారు. రిపోర్ట్ వచ్చిన తరువాత తగిన కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామన్నారు. చనిపోయిన వారి మెడికల్ బిల్స్ తీసుకుని సీఎంఆర్ఎఫ్ ద్వారా చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

మరణ కారణాలపై లోతుగా విశ్లేషిస్తున్నాం: కలెక్టర్

గత రెండు నెలలుగా గ్రామంలో ఎంత మంది చనిపోయారు? ఏ వ్యాధి కారణంతో చనిపోయారు? ఏ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నారనే అంశాలపై నివేదిక తీసుకున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మీ తెలిపారు. సహజ మరణాల కన్నా జూలై, ఆగస్టు నెలల్లో ఎక్కువ మరణాలు సంభవించటానికి గల కారణాల అన్వేషణ కోసం 14 వైద్య బృందాలను నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు ఆరోగ్య సిబ్బందిని, ఆశా వర్కర్లతో ఈ నెల 2 తేదీ నుంచి గ్రామంలో ఇంటింటికి సర్వే చేపట్టి నట్లు తెలిపారు. గ్రామంలో 870 గృహాలు ఉన్నాయని, ఇప్పటి వరకు 400 గృహాలను సర్వే చేయడం జరిగిందని, మిగిలిన గృహాలను రెండు రోజులలో సర్వే పూర్తి చేస్తామని వెల్లడించారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో భయాలను పోగొట్టేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. క్వారీ నుంచి ఏర్పడే పొల్యూషన్‌ను అధ్యయనం చేయడానికి టీంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అర్డీఓ శ్రీనివాసరావు , జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, డీఎంహెచ్ఓ డాక్టర్ కే విజయలక్ష్మీ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఏ శ్రావణ్ బాబు, డీపీఓ నాగసాయి కుమార్, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్, మెడికల్, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న వీర పాండియన్,కలెక్టర్ నాగలక్ష్మి

ఎరువులు సరిహద్దులు దాటిస్తే క్రిమినల్ కేసులు

- విజిలెన్స్ ఎస్పీ సూర్య శ్రావణ్ కుమార్

గుంటూరు సిటీ, దాచేపల్లి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎరువులను సరిహద్దులు దాటించి పక్క రాష్ట్రానికి తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ డీ సూర్యశ్రావణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పొందుగుల బ్రిడ్జి సమీపంలో ఈ నెల 2వ తేదీన స్వాధీనం చేసుకున్న యూరియా వివరాలను ఆయన వెల్లడించారు. ఒక ఆటోలో ఎలాంటి బిల్లు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 14 ఎరువుల బస్తాలను పట్టుకొని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తెలంగాణ లోని దామరచర్ల మండలానికి చెందిన పులి పిచ్చియ్య, భూక్యా రవి, మరో బాలుడు ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా యూరియా తరలిస్తున్నందున కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులకు గురజాల కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా పరిధిలో ఎవరైనా అక్రమంగా ఎరువులను ఎక్కువ ధరలకు అమ్మడం గాని, ఇతర రాష్ట్రాలకు రవాణా చేయడం గాని, యూరియా అందుబాటులో ఉండి కుడా కృత్రిమ కొరతని సృష్టించటం కూడా నేరమన్నారు.అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



పొందుగల వద్ద విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఎరువులు

ఒకే రోజు.. 300 మందికి రేషన్ అంట..!

- మతలబు అంతా.. పోర్టబిలిటీలోనే..
- ఈ నెల ఇప్పటి వరకు జరిగిన రేషన్ పంపిణీలో 45 శాతం పోర్టబిలిటీ



గుంటూరు,సెప్టెంబరు 4 (ఆంధ్ర జ్యోతి): రేషన్ సరుకుల పంపిణీలో అనుమతిస్తోన్న పోర్టబిలిటీ (ఎవరు ఏ షాపులోనైనా సరుకులు తీసుకొనే) సదుపాయం జిల్లాలో పక్క దారి పడుతోన్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీని వలన చాలా దుకాణాల్లో రేషన్ పంపిణీ ప్రారంభించిన మూడు, నాలుగు రోజుల్లోనే నో స్టాకు బోర్డులు వెలుస్తోన్నా యి. దీంతో రేషన్ సరుకులు ఏ డిపోకి వెళ్లి తీసుకోవాలో తెలియని పరిస్థితి తలెత్తుతోంది. సాధారణంగా వలస కార్మికులు, చిరునామాలు మారిన వాళ్లు 10 నుంచి 20 శాతం మంది ఉంటారు. వాళ్లు ఇబ్బంది పడకూడదన్న ఆలోచనతో ప్రభుత్వం పోర్టబిలిటీ తీసుకొస్తే 45 శాతం పైగా పోర్టబిలిటీ లావాదేవీలు జరిపి సరుకులను డీలర్లు దారి మళ్లించేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్ కావడంతో ప్రస్తుత సెప్టెంబరు నెలలో చాలామంది డీలర్లు పోర్టబిలిటీ ఇవ్వడం లేదు.

ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో రేషన్ సరుకుల పంపిణీలో పోర్టబిలిటీని తీసుకొచ్చింది. ముఖ్యంగా పనుల కోసం గ్రామాల నుంచి ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస వస్తుంటారు. వాళ్లు ప్రతీ నెలా స్వగ్రామానికి వెళ్లి రేషన్ తీసుకోవాలంటే ఎన్నో వ్యయప్రయాసలకోర్చాల్సి ఉంటుంది. అలానే ఇంటి అద్దెలు పెచ్చుగా ఉన్నాయని నగరం/ పట్టణంలోనూ మారుమూల కాలనీలకు నివాసాలను మారుస్తుంటారు. వాళ్లు కూడా నాలుగైదు కిలోమీటర్ల దూరం ప్రయాణించి రేషన్ సరుకులు తీసుకోవాలంటే కష్టమే. అలానే ఒన్ నేషన్ ఒన్ రేషన్‌కార్డు విధానం కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. ఈ విధానంలో దేశంలోని ఏ రాష్ట్రానికి చెందిన లబ్ధిదారుడైనా తాను నివాసం ఉంటున్న ప్రాంతంలో రేషన్ దుకాణానికి వెళ్లి సరుకులు పొందవచ్చు. అయితే ఈ పోర్టబిలిటీని చాలామంది డీలర్లు పక్కదారి పట్టించేస్తున్నారు. ఈ-పోస్ యంత్రం తీసుకొని రేషన్ బియ్యం అవసరం లేని కుటుంబాల వద్దకు వెళ్లి వేలిముద్రలు వేయించుకొని అందుకు ప్రతిఫలంగా నగదు చేతిలో పెడుతున్నారు. ఆ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కి తరలించి సొమ్ము చేసుకొంటున్నారు.

గుంటూరు జిల్లాలో 5 లక్షల 88 వేల 693 కార్డులున్నాయి. గురువారం(ఈ నెల 4వ తేదీ) సాయంత్రం వరకు 2,69,919 మంది సరుకులు తీసుకొన్నారు. ఇందులో పోర్టబిలిటీలో 1,23,588(45 శాతం)మంది సరుకులు తీసుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోన్నది. బాపట్ల జిల్లాలో 2,53,537 మంది సరుకులు తీసుకోగా పోర్టబిలిటీలో 79,998 (31.55 శాతం) మంది తీసుకొన్నారు. బాపట్ల జిల్లాలో పోర్టబిలిటీ శాతం గుంటూరుతో పోల్చితే తక్కువగానే ఉన్నది. పల్నాడు (మిగతా 4వ పేజీలో)

సర్దుబాటు చేయరూ..!

- మాతృశాఖలో చేర్చాలంటూ వేడుకోళ్లు
- నిర్దిష్టమైన జాబ్ చార్టు లేకపోవడమే కారణం

సచివాలయ ఉద్యోగుల నుంచి వెల్లువెత్తుతున్న డిమాండ్



పాలనా వ్యవస్థలో ఆరో వేలుగా ముద్రపడిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉంది. జాబ్ చార్టు లేని ఉద్యోగం కావడంతో బండెడు చాకిరీ చేయాల్సిన పరిస్థితి ఉందంటూ వాపోతున్నారు. ఇటు శాఖాపరమైన విధులు, అటు సచివాలయ విధులు వెరసి వారి పని తడిసి మోపెడు అవుతోంది. ఈ నేపథ్యం లో వారు కొత్త డిమాండును తెరమీదకు తెచ్చారు.

గుంటూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలను పూర్వపక్షం చేస్తూ, వాటికి సమాంతరంగా నడిచే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం తెరమీదకు తెచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 13వేల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారు. ఇప్పుడు ఆ ఉద్యోగులే గ్రామ, వార్డు సచివాలయాలను రద్దు చేసి ఉద్యోగులను మాతృ శాఖల్లోకి పంపించాలని, అదనంగా ఉద్యోగులను ఇతర ప్రభుత్వ విభాగాల్లోని ఖాళీల్లో సర్దుబాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ద్వితీయశ్రేణి ఉద్యోగుల్లా పరిస్థితి

సచివాలయ వ్యవస్థ ఏర్పడి ఆరు సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వ పరిధిలోని కొందరు అధికారులు, కొందరు సీనియర్ ఉద్యోగులలో, సచివాలయ వ్యవస్థలో ఉద్యోగులు అంటే (మిగతా 4వ పేజీలో)

ఇంక్రిమెంట్లు నిల్..

సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మం జూరు చేయడం లేదు. ప్రొబేషన్ ఆలస్యం అయిన కాలానికి బకాయిల చెల్లింపులు గురించి పట్టించుకోవడం గానీ, రికార్డు అసిస్టెంట్ క్యాడర్‌ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌కు మార్పు చేయడం, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం ఆరు సంవత్సరాల స్పెషల్ ఇంక్రిమెంట్, పదోన్నతులు వంటి ఎన్నో రకాల డిమాండ్లు ఇప్పటికీ డిమాండ్లుగానే మిగిలిపోయాయి. వీటన్నింటికంటే ముఖ్యమైన డిమాండ్ తమను మాతృ శాఖల్లో విలీనం చేయమని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



రాజకుమారిని సన్మానిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్సీ రాజా, ఎమ్మెల్యే నసీర్

స్త్రీశక్తితో.. మహిళా సాధికారత

చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

గుంటూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'స్త్రీశక్తి' పథకం ద్వారా మహిళా సాధికారత సాధ్యమయిందని చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అధ్యక్షతన గుంటూరులో నిర్వహించిన స్త్రీశక్తి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులుగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మాజీ మంత్రి రాజకుమారి, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ రప్పా రప్పా అంటూ నరుకుడు రాజకీయం చేస్తుంటే, తాము అభివృద్ధి మంత్రాన్ని ముందుకు తీసుకువెళతున్నామన్నారు. ఉల్లి, మిర్చి గురించి జగన్ మాట్లాడుతుంటే రైతులు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఉల్లి, మిర్చి రైతుల గురించి చంద్రబాబు నాయుడుకు తెలిసినంత రాష్ట్రంలో మరెవరికీ తెలియదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు కలలు సాకారం చేశామన్నారు. తల్లికి వందనంతో ప్రతి ఇంటా బిడ్డల చదువులకు భరోసా కల్పించామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించి ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నారని అన్నారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ బల పడిందని, దీంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో చెప్పిన మాట చెప్పినట్లు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మైనారిటీ ప్రజానీకం అధికంగా ఉన్న తూర్పు నియోజకవర్గానికి సూపర్ సిక్స్ పథకాలతో అధిక శాతం మంది లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పేరిట చిన్న పిల్లల ను సైతం మోసం చేసిన మేనమామగా జగన్ చరిత్రహీనుడిగా మిగిలి పోతారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజా విమర్శించారు. అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ఒకేతాటిపై నడిపిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీల, నేతలు చిట్టాబత్తుని చిట్టిబాబు, దాసరి రాజా మాస్టర్, జాగర్లమూడి శ్రీనివాసరావు, సమత, అశోక్, భారతి, మహిళలు పాల్గొన్నారు.

గురువుకు పట్టం 6

- జిల్లా స్థాయిలో 33 మంది టీచర్లకు దక్కనున్న సత్కారం
- నేడు టీచర్స్ డే సందర్భంగా అవార్డుల అందజేత
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురి ఎంపిక

పత్రికా రంగంలో రాణించాలనుకునే యువకులకు
గొప్ప అవకాశం



మీరు చేయవలసిందల్లా
మంచి వాక్చాతుర్యము, కృషి, పట్టుదల, ఆసక్తి, ఉత్సాహము, ఓర్పు నేర్పులతో ఎదుటి వారిని మెప్పించి ఒప్పించి
ఆంధ్రజ్యోతి దినపత్రికకు
అడ్వర్‌టైజ్‌మెంట్స్ సేకరించడమే.

అడ్వర్‌టైజ్‌మెంట్ ఆఫీసర్

విద్యార్హత : Degree/ MBA * Males Only
వయసు : 25-30
జీతం : అర్హత, అనుభవం ఆధారంగా ఆకర్షణీయమైన జీతభత్యములు.
అనుభవం : పత్రికా రంగం/ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ రంగంలో అనుభవం గల వారికిప్రాధాన్యత

యాడ్ రిప్రజెంటేటివ్స్

విద్యార్హత : Degree * Males Only
వయసు : 25-30
జీతం : అర్హత, అనుభవం ఆధారంగా ఆకర్షణీయమైన జీతభత్యములు.
అనుభవం : పత్రికా రంగం/ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ రంగంలో అనుభవం గల వారికిప్రాధాన్యత

తెలుగులో చక్కగా మాట్లాడటం, చదవటంతో పాటు ఇంగ్లీషు భాష పై అవగాహన ఉండాలి.

పనిచేయవలసిన కేంద్రాలు : గుంటూరు సిటి, బాపట్ల, రేపల్లె

ఆసక్తి కలవారు పూర్తి వివరములతో కూడిన బయోడేటాను bm.gnt@andhrajyothy.com కు మెయిల్ పంపవచ్చును. లేదా ఈ దిగువ అడ్రస్‌లో ది. 8-9-2025 న సంప్రదించవచ్చు.

ఆంధ్రజ్యోతి 4/1 బ్రాడీపేట, రఘుమాన్షన్, 2వ అంతస్థు, గుంటూరు

రైతులకు తీరని ద్రోహం చేసిన జగన్ ప్రభుత్వం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వం రాష్ట్ర రైతులను అనేక విషయాలలో దారుణంగా మోసం చేసిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చి, చిన్నచిన్న అవసరాలకు కూడా రైతులను యాచించే స్థితికి తీసుకొచ్చారని ఆయన మండిపడ్డారు. రైతులకు న్యాయంగా దక్కాల్సిన విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు, టార్పాలిన్లను వైసీపీ నేతలు దారి మళ్లించి సొమ్ము చేసుకున్నా జగన్ ఏనాడు నోరెత్తలేదని విమర్శించారు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతుల్ని వంచించింది, రీసర్వే పేరుతో రైతులకు భూసమస్యలు తీసుకొచ్చింది జగన్ కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం సకాలంలో రైతులకు ఎరువులు అందించిందన్న జగన్ మాటలు పచ్చి అబద్ధాలని పేర్కొన్నారు. ఆనాడు కట్ట యూరియా కోసం రైతులు వైసీపీ నేతల్ని బతిమాలుకుంటూ, ఆర్బీకేల వద్ద పడిగాపులు కాశారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతుల్ని మోసగించి, ఆఖరికి వారికి చెల్లించాల్సిన డబ్బులు బకాయి పెడితే, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1,674 కోట్లు జమచేసిందని తెలిపారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతలు

గుంటూరు(విద్య),సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డులకు ఎంపికైన వారి వివరాలను ఉన్నత విద్యామండలి, సాంకేతిక విద్యామండలి గురువారం ప్రకటించింది. సాంకేతిక విద్యా విభాగం నుంచి నల్లపాడు ఎంబీటీఎస్ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఆర్ ప్రకాశ్ రావు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, డాక్టర్ సీహెచ్ మోసెస్ అరవింద్ ఉత్తమ అధ్యాక అవార్డులకు ఎంపికయ్యారు. అదేవిధంగా ఉన్నత విద్యా విభాగం నుంచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ. గుజ్జు చెన్నారెడ్డి (డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్), ప్రొ. పీపీఎస్ పవన్ కుమార్ (డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్), ప్రొ. దివ్య తేజోమూర్తి వలసాని (డిపార్ట్మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్), అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ పొడ (డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ), ప్రొ. ఆర్ రమేష్ రాజు (డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ) తదితరులు ఉత్తమ అధ్యాపక అవార్డులకు ఎంపికయ్యారు.

వర్సిటీలో కొనసాగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు



వివిధ విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన బాలికలు

ఏఎన్‌యూ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల నాలుగో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు గురువారం ఉత్సాహభరితంగా సాగాయి. క్రీడాకారులు పోటీలలో తమ క్రీడా కౌశల్యాన్ని చూపారు. ఏకలవ్య ఆదర్శ పాఠశాలల సంయుక్త కార్యదర్శి ప్రసాద్, అసిస్టెంట్ కార్యదర్శి హరి, ఈఎంఆర్ఎస్ కన్సల్టెంట్స్ కృష్ణారావు, రంగారావు, క్రీడాధికారి శ్యామసుందర్రావు, గురుకులం అధికారులు పోటీలను పర్యవేక్షిస్తున్నారు. తొలి దశ క్రీడల్లో భాగంగా బాలికలకు పోటీలు శుక్రవారంతో ముగియనున్నాయి.

నిబద్ధత కలిగిన పోలీసు అధికారి ఉమేష్‌చంద్ర

మంత్రి మనోహర్

తెనాలి క్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దివంగత ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్‌చంద్ర తన బాధ్యతలను సమాజం పట్ల ఎంతో నిబద్ధతతో కొనసాగించారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక చెంచుపేటలోని ఉమేష్‌చంద్ర విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నక్సల్స్ కాల్పుల్లో అశువులు బాసిన ఉమేష్‌చంద్ర ఐపీఎస్ అధికారిగా తక్కువ కాలం పనిచేసినా పోలీసు శాఖలోను, సమాజంలోను కలకాలం గుర్తిండిపోయే విధంగా ఆదర్శవంతంగా నిలిచారన్నారు. కడప ప్రాంతంలో ఫ్యాక్షనిజాన్ని, కరీంనగర్ అడ్డాగా సాగిన నక్సలిజాన్ని అణిచి వేయడంలో ఆయన చూపిన పోరాట పటిమ ఇప్పటికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి కొనియాడారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పోలీసుశాఖకు ఉమేష్‌చంద్ర ఒక ప్రేరణ అన్నారు. నక్సలిజం, ఫ్యాక్షనిజంపై ఉక్కుపాదం మోపడంలో ఆనాడు ఆయన కీలక భూమిక పోషించారని, జనజాగృతి అనే సేవా సంస్థను ఏర్పాటు చేసి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజలలో చైతన్యం నింపారని గుర్తు చేశారు. ఉమేష్‌చంద్ర ఇక్కడి వాసి కావడం మనందరికీ గర్వకారణం అని ఆలపాటి కొనియాడారు. తదనంతరం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ స్వర్గీయ ఉమేష్‌చంద్ర సతీమణి చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వృత్తికి, సమాజానికి అంకితభావంతో ఉమేష్ చంద్ర చేసిన సేవలను వివిధ రూపాల్లో ఎప్పటికీ కొనసాగిస్తూనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, డీఎస్పీ జనార్ధనరావు, పట్టణ సీఐలు, ఎస్ఐలు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.



ఉమేష్‌చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి, ఉమేష్‌చంద్ర సతీమణి కలెక్టర్ నాగరాణి

నీటితో కళకళలాడుతున్న టెయిల్‌పాండ్



రెంటచింతల, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ నీటితో కళకళలాడు తోంది. విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్‌గేట్లకుగానూ 3 గేట్లను 1.5 మీటర్లు, 1 గేట్‌ను 1 మీటర్ మేర ఎత్తి 25,492 క్యూసెక్కుల నీటిని, టేల్‌రేస్ చానల్ ద్వారా 8,600 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు చెప్పారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 10,916 ఎంయూల విద్యుత్ తయారైందన్నారు. రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో 75.50 మీటర్లమేర నీరుందని, ఇది 7,080 టీఎంసీలకు సమానమని చెప్పారు.

నాగార్జున సాగర్ నీటి సమాచారం

విజయపురిసౌత్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గురువారం నాటికి 587 అడుగులుగా ఉంది. ఇది 305.50 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7,190 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,820 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లోగా 53,210 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లోగా 1,97,238 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

అధికారంలో ఉండగా రైతులను గాలికొదిలేసి ఇప్పుడు మొసలి కన్నీరు

● జగన్‌పై డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం ధ్వజం

గుంటూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉండగా వ్యవసాయ రంగాన్ని గాలికొదిలేసిన మాజీ సీఎం జగన్ ఇప్పుడు రైతుల సమస్యలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు ధ్వజమెత్తారు. గుంటూరులోని డీసీఎమ్ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం జగన్ తన ఇన్‌స్టాలో రైతులకు యూరియా కొరత ఉందంటూ ఫేక్ వీడియోలతో మోసపూరిత ప్రకటనలు చేయటం సరికాద న్నారు. ఏదో అభూత కల్పనలు సృష్టించి రాష్ట్రంలో రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూసేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మాజీ సీఎం జగన్ తమ హయాంలో రైతులకు 12 లక్షల టన్నుల యూరియాను రైతులకు అందిస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం 15 లక్షల టన్నుల యూరియాను అందిం చిందని హరిబాబు నాయుడు స్పష్టం చేశారు.

ఒకే రోజు.. 300 మందికి రేషన్ అంట..!

(3వ పేజీ తరువాయి)

జిల్లాలో 3,71,876 మంది రేషన్ తీసుకోగా పోర్టబిలిటీలో 1,43,132(38.48 శాతం) మంది తీసుకొన్నారు. మొత్తంగా గుంటూరు జిల్లాలోనే ఎక్కువగా పోర్టబిలిటీ దుర్వినియోగం జరుగుతోన్నది. ఒక్కో రేషన్ షాపులో రోజుకు 300లకు పైగా కార్డులకు సరుకులు పంపిణీ చేస్తుండటంపైనా అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఒక వ్యక్తి రేషన్ తీసుకోవాలంటే కనీసం నాలుగైదు నిమిషాల సమయం పడుతుంది. దీనిని పరిగణనలోకి తీసుకొంటే గంటకు 15 మంది సరుకులు తీసుకోగలరు. ఈ లెక్కన నిర్విరామంగా రోజుకు 12 గంటల పాటు సరుకులు పంపిణీ చేసినా 180 మందికి మించి ఇవ్వలేరని విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో కచ్చితంగా ఈ-పోస్ యంత్రాలను కార్డుదారుల ఇళ్ల వద్దకు తీసుకెళ్లి వేలిముద్రలు వేయించుకొని సరుకులు దారి మళ్లిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

69 పంచాయతీలకు విలీన గ్రహణం..!

(3వ పేజీ తరువాయి)

ఈస్ట్ బాపట్ల, కొండబట్లవారిపాలెం, మరుప్రోలువారిపాలెం, ముత్తాయపాలెం, పిన్నిబోయిన వారిపాలెం, పోతురా జకొత్తపాలెం, తూర్పు పిన్నబోయినవారిపాలెం, వెస్ట్ బాపట్ల పంచాయతీలను విలీనం చేయగా.. చిలకలూరిపేట మునిసిపాలిటీలో దండమూడి పంచాయతీని, గుంటూరు కార్పొరేషన్‌లో చినపలకలూరు, లాలాపురం పంచాయతీలను విలీనం చేశారు. మంగళగిరి మునిసిపాలిటీలో ఆత్మకూరు, బేతపూడి, చిన కాకాని, చినవడ్లపూడి, కాజ, కాశివారి పాలెం, కురగల్లు, నీరుకొండ, నిడమర్రు, నూతక్కి, పెదవడ్లపూడి, రామచంద్రా పురం, యర్రబాలెం పంచాయతీలను విలీనం చేయగా.. తాడేపల్లి మునిసిపాలిటీలో చిర్రావూరు, గుడిమెడ, ఇప్పటం, కొలనుకొండ, మెల్లంపూడి, పెనుమాక, ప్రతురు, ఉండవల్లి, వడ్డేశ్వరం పంచాయతీలను విలీనం చేశారు. అలాగే అమరావతి క్యాపిటల్‌లో అబ్బరాజుపాలెం, అనంతవరం, బోరుపా లెం, దొండపాడు, హరిచంద్రాపురం, ఐనవోలు, లింగాయపాలెం, మల్కాపురం, మందడం, నెక్కళ్లు, నేలపాడు, పెదపరిమి, రాయపూడి, శాఖమూరు పంచాయతీలను విలీనం చేశారు. విలీన ప్రక్రియపై అభ్యంతరాలు వచ్చినా లక్ష్య పెట్టలేదు. ఫలితంగా పంచాయతీలకు సంబంధించి అనేక మంది కోర్టులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఎన్నికలు నిలిచిపోయాయి. ఈ కారణంగా 69 పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయినట్టు అధికారులు తెలిపారు.

జీఎస్టీ తగ్గింపుతో అన్ని రంగాలకు ఊరట: ధూళిపాళ్ల

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం జీఎస్టీ భారాన్ని తగ్గించడంతో అన్ని రంగాల ప్రజలకు ఊరట దక్కిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంస్కరణలతో భారతదేశం వికసిత భారత్ దిశగా పయనిస్తోందని ఆయన కొనియాడారు. ప్రభుత్వం వివిధ వర్గాలలోని అనేక వస్తువులపై జీఎస్టీని తగ్గించినందుకు ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. మధ్యతరగతి వస్తువులపై, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించి సామాన్య ప్రజలకు, వ్యవసాయ రంగానికి చేయూతనందించడం శుభపరిణామమని నరేంద్ర అన్నారు. ప్రాణాలను రక్షించే మందులపై జీఎస్టీని 12 శాతం నుంచి పూర్తిగా తగ్గించడమే కాకుండా క్యాన్సర్, అరుదైన వ్యాధులు, ఇతర తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలకు ఉపయోగించే ఔషధాలపై జీఎస్టీని మాఫీ చేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆటోమోటివ్ రంగానికి కూడా చేయూతనిచ్చేలా, సామాన్యులకు బీమాను అందుబాటులోకి తీసుకురావడానికి జీఎస్టీని మినహాయించడం ప్రజలకు వరమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పన్ను సంస్కరణలకు నాంది పలికి దేశాన్ని వికసిత భారత్ వైపు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ కొనియాడారు.

విద్యుత్ శాఖలో... జూనియర్ ఇంజనీర్లకు ఏఈలుగా పదోన్నతి

● దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైల్ క్లియర్

గుంటూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (ఏపీ సీపీడీసీఎల్) సంస్థలో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీర్లను ఏఈలుగా పదోన్నతి కల్పిస్తూ సీఎండీ పుల్లారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్య తీరినట్లయింది. సీపీడీసీఎల్ పరిధిలోని 53 మంది జూనియర్ ఇంజనీర్లకు సెక్షన్ ఆపరేషన్ ఏఈలుగా పదోన్నతి కల్పించి వారికి కొత్తగా పోస్టింగ్‌లు కూడా కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కొత్తగా సర్కిల్స్ పునర్విభజన చేసిన నేపథ్యంలో ఆయా సర్కిల్స్ పరిధిలోని సెక్షన్‌లకు ఏఈలను నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఏపీ సీపీడీసీఎల్‌లో సెక్షన్ స్థాయిలో అనేక మంది జూనియర్ ఇంజనీర్లుగా పనిచేస్తోన్న వారు దశాబ్దకాలంపైగానే పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. పదోన్నతులు లేక అనేక సెక్షన్ కార్యాలయాల్లో జూనియర్ ఇంజనీర్లనే ఇన్‌చార్జులుగా నియమించి కాలం గడుపుతున్నారు. అత్యధికంగా ప్రకాశం, పల్నాడు సర్కిల్స్ పరిధిలోని సెక్షన్ కార్యాలయాల్లో జూనియర్ ఇంజనీర్లే ఇన్‌చార్జ్ ఏఈలుగా కొనసాగుతున్నారు. సీపీడీసీఎల్ పరిధిలో మొత్తం 53 మందికి పదోన్నతులు కల్పించిన సీఎండీ అదే సమయంలో వారికి పోస్టింగులు ఇచ్చారు. సీఎండీ నిర్ణయం పట్ల ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

ఆరుగురు ఏఓలకు ఎంపీడీఓలుగా ప్రమోషన్

గుంటూరు సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆరుగురు ఏఓలకు ఎంపీడీఓలుగా పదోన్నతి కల్పిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పల్నాడు జిల్లాలలోని చేబ్రోలు, నాదెండ్ల, రొంపిచర్ల ఏఓలుగా పనిచేస్తున్న ఏ ఉమాదేవి, ఎస్ స్వరూప రాణి, ఏఓ వి శ్రీనివాసరావు, వి వెంకటేశ్వరరావు, ప్రకాశం జిల్లా కొల్లిపర ఏఓ వి ప్రతాపరెడ్డి, పెదకాకాని ఏఓ సీహెచ్ శ్రీనివాసరావు (కమిషనర్ కార్యాలయం) లకు ఎంపీడీఓలుగా పదోన్నతి కల్పించారు. డిప్యూటీ ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ నుంచి ఎంపీడీఓలుగా ప్రమోషన్ పొందిన మరో నలుగురుని ఉమ్మడి జిల్లాకు కేటాయించారు.

విద్యుదాఘాతంతో కౌలురైతు మృతి

భట్టిప్రోలు (కొల్లూరు), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామానికి చెందిన వాకా శరత్ (25) అనే కౌలు రైతు గురువారం మృతి చెందాడు. శరత్ ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. పొలానికి నీటిని పెట్టిన అనంతరం మోటార్ స్విచ్ ఆఫ్ చేస్తుండగా కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు శరత్ భార్య కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామని ఈ సందర్భంగా ఎస్ఐ చెప్పారు.

సర్దుబాటు చేయరూ..?

(3వ పేజీ తరువాయి)

ద్వితీయ శ్రేణి పౌరుల మాదిరిగా చిన్న చూపుతో వివక్షకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కారణంగా గ్రామ సచివాలయం నుంచి రాష్ట్ర సచివాలయం వరకు ఎక్కడ ఏ పనికి అవసరం అయితే అక్కడ తమను వాడుకుంటున్నారు తప్ప ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చడం లేదని ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయి అధికారులు కనీసం పండుగలు, సెలవులు, ఆదివారాలలో సైతం పని ఒత్తిడితో ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారు. తాజాగా తల్లికి వందనం, రేషన్ కార్డుల జారీ వంటి పలు సంక్షేమ పథకాల సమయంలో రాత్రింబవళ్లు పనిచేయాల్సిన పరిస్థితి. ప్రతి శాఖ పనికి ఒక ఉద్యోగిపై అనేక శాఖల అధికారుల అజమాయిషీ వలన ఉద్యోగులు మానసిక వత్తిడికి గురై సరికొత్త ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.

జాబ్ చార్టులో నిర్దిష్టత ఏది?

సచివాలయ వ్యవస్థ రూపకల్పన జరిగి ఇప్పటికి ఆరేళ్లవుతోంది. కానీ ఈరోజు వరకూ ఉద్యోగుల విధులకు సంబంధించి స్పష్టమైన జాబ్‌చార్టును విడుదల చేయలేదు. పంచాయతీ కార్యదర్శికి కార్యదర్శివిధులతోపాటు, సంక్షేమ పథకాల అమలు బాధ్యత అప్పగించారు. వాటితోపాటు ఇతర అనుబంధ ఉద్యోగులైన వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, వీఆర్వో, మహిళా పోలీస్ సహా పలువురు ఉద్యోగులకు వారి శాఖాపరమైన విధులతోపాటు, సంక్షేమ కార్యక్రమాల అమలు, సర్వేలు, ప్రభుత్వ కార్యక్రమాల పనులను కూడా అప్పగిస్తున్నారు. ఇలా నిర్దిష్టమైన జాబ్‌చార్టు లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర గందరగోళం, ఒత్తిడికి గురవుతున్నారు.

7న పెదకాకాని శివాలయంలో దర్శనాల నిలిపివేత

పెదకాకాని, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 7వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా దర్శనాలను నిలిపివేస్తున్నట్లు దేవస్థానం ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం స్వామి వారి మహా నివేదన అనంతరం ఆలయ తలుపులు మూసి వేస్తామని, ఆ రోజు నిర్వహించే రాహుకేతు పూజలు కూడా నిలిపేస్తామన్నారు. 8వ తేదీ ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనాలు, అభిషేకాలు, ఇతర అన్ని సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.

యాత్రికుడికి గుండెపోటు

● వెంటనే ఇంజక్షన్ ఇవ్వడంతో దక్కిన ప్రాణాలు

వినుకొండటౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్ నుంచి విజయవాడ దుర్గమ్మ గుడికి వెళ్తున్న యాత్రికుల బస్సులో ఓ వృద్ధుడికి గుండెపోటు రావడంతో తోటివారు ఆయన్ను హుటాహుటిన వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి ఇంజక్షన్ చేయించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటన గురువారం జరిగింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన యాత్రికుల బస్సు వినుకొండ వైపు నుంచి విజయవాడ దుర్గమ్మ గుడికి వెళ్తుండగా బస్సులో ప్రయాణిస్తున్న అశోక్‌సేన్ అనే వృద్ధుడికి గుండెపోటు వచ్చింది. బస్సును నరసరావుపేట రూట్‌లో ఆపి ఓ ఆటో డ్రైవర్ సాయంతో హుటాహుటిన ఆయన్ను విను కొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి గుండెపోటు ఇంజక్షన్ చేయించారు. దాంతో ఆయన ప్రాణాలతో బయటపడ్డారు. మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడకు తీసుకెళ్లారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రొంపిచర్ల, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రొంపిచర్ల నుంచి సంతగుడిపాడు వెళ్లే దారిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అతడు మరణించి ఉంటాడని రొంపిచర్ల పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుని వివరాలు తెలియరాలేదని ఎస్సై మణికృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఆయన చెప్పారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

70,144 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 75,968 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 70,144 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 15,795 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	10000	14300	334	10500	14500
నెంబరు. 5	10000	13400	నెంబరు. 5	10000	13500
273	----	----	273	10500	13800
341	10000	15300	341	11000	15500
4884	----	----	4884	10000	13500
సూపర్ 10	---	----	**ఏసీ స్పెషల్ వెరైటీ**		
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			తేజ	10000	15300
తేజ	10000	15400	బ్యాడిగి 355	10000	14800
షార్క్-1	-----	----	దేవనూర్ డీలక్స్	10500	13500
బ్యాడిగి 355	10000	15000	ఆర్మూరు	----	----
దేవనూరు డీలక్స్	10000	13600	తాలుకాయలు	5000	7800
ఆర్మూరు	9800	12500			

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➺ గుంటూరులోని ప్రముఖ డయాగ్నస్టిక్ డిస్ట్రిబ్యూటర్ దగ్గర సేల్స్ రిప్రజెంటేటివ్‌గా పని చేయుటకు B.Sc MLT లేక MLT అర్హత గల అభ్యర్థుల కావలెను. సంప్ర॥ 7013786366. AJG-248972

➺ ఫర్నిచర్ స్టోర్ నందు పనిచేయుటకు "సేల్స్ మెన్", క్యాషియర్ (F) కావలెను. ఇంటర్వ్యూ : 6 & 7/09/25, టైమింగ్స్ ఉ : 10:00 - సా : 5:00, పల్నాడు రోడ్, (HP) పెట్రోల్ బంక్ ఎదురు, నరసరావుపేట. ఫోన్ : 99638 48003. AJG-248972

➺ అద్దంకి, గుంటూరు సమీపంలో గల కళ్యం టెక్స్‌టైల్స్‌లో సెక్యూరిటీ గార్డ్సు, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, లేడీ గార్డ్సు కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం గలదు. వెంటనే సంప్రదించండి Cell No: 98480 91341, 7032723059. RK-738

➺ మంగళగిరి, తెనాలి ఏరియాలో పురుగుమందు కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : డిగ్రీ, జీతం : 15,000 + 3000. సంప్ర॥ 9121469383 AJG-239688

➺ HDFC లైఫ్ కంపెనీ కొరకు పనిచేయుటకు అడ్వైజర్స్ కావలెను కమీషన్ + ఇన్‌సెంటివ్స్ + గిఫ్ట్స్ + టూర్స్ & Promotions, Age no bar, సంప్రదించండి : 9985666606. AJG-248860

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➺ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999 AJB-209492

పోయినవి

➺ మిన్నకంటి సంపూర్ణ W/o. శ్రీనివాసరావు, ఇ.నెం. 17-1-26, సాలిపేట, తెనాలి. నాకు సంబంధించిన Doc.No. 8747/1994 సబ్‌రిజిష్టర్ ఆఫీసు, గుంటూరు (RO) నందు రిజిష్టరు కాబడిన డాక్యుమెంటు మా స్వగ్రామమైన అచ్చంపేట, పల్నాడు జిల్లా నందు లాయరుగారితో సంప్రదించడానికి వెళ్ళినప్పుడు నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ : 9502613316 కు తెలుపగలరు. AJG-239689

➺ I, CHINTHABATTUNI VELAMGINI RANI W/o. Anil Kumar, Resident of Door No : 10-125, Pedakurapadu Village and Mandal, Palnadu District. I lost my original Passport Number X7407019 travelling from home Venkatareddy Nagar to Arundalpet Meeseva Office. If found please report to call @ 81216 70047 AJB-209495

➺ భావన భట్ D/o. బి. దేవేంద్ర సింగ్ (లేట్), R/o. F.NO. 510, స్పెక్ట్రీ ఎ.ఎస్.ఎం.ఆర్ వినయ్ బిజానికా, మసీదు బండ, కొండపూర్, సెరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణకి చెందిన నా ఓపెన్ ప్లాట్ ప్రాపర్టీ 367 చ.గ.లకి చెందిన గుంటూరు జిల్లాలోని పెదకాకాని మండలంలోని అగతవరప్పాడు ఏరియాలో నా పేరు మీద హక్కు విడుదల చేయబడిన దస్తావేజు డాక్యుమెంట్ నెంబర్ 2956/2024, సర్వే నెంబర్ 79, ప్లాట్ నెం: 2, తాలూకు లింక్ డాక్యుమెంట్ 1570/2020, 15-05-2025న డాక్యుమెంట్‌లోని మొదటి పేజీ గుంటూరు సిటీలోని బృందావనగార్డెన్స్ దగ్గరలో ఫొటోస్టాట్ షాపు వద్ద పోయినది. కావున దొరికినవారు పై అడ్రస్‌కు పంపగలరు. భావన భట్, 9989895245. AJG-248863

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!


గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్





గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11213, 99854 11225, 99854 01877, 99854 04047, 99854 01614

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): నెహ్రూనగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా నెహ్రూనగర్ 1 నుంచి 9వ లైను వరకు మోతిలాల్‌నగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఈఈ పీహెచ్ ఖాన్ గురువారం తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

21న జాషువా పద్యపఠన పోటీలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా స్థానిక బ్రాడీపేట, సీపీఎం కార్యాలయంలో ఈ నెల 21న జాషువా పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఎస్.భావన్నారాయణ గురువారం తెలిపారు. పోటీలు సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో జరుగుతాయని చెప్పారు. విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేయనున్నట్టు తెలిపారు. ఆసక్తిగలవారు 86392 16049, 7569116080 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

12న జిల్లా జూనియర్ అథ్లెటిక్ జట్ల ఎంపికలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 12న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సింథటిక్ ట్రాక్‌లో జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ గురువారం తెలిపారు. అండర్-14,16,18,20 బాల, బాలికల విభాగాల్లో ఈ ఎంపికలు జరుగుతాయని చెప్పారు. ఎంపికైన జట్టు ఏలూరులో జరిగే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్ర ం, ఆధార్ కార్డు తీసుకొని 12న ఉదయం 9 గంటలకు సింథటిక్ ట్రాక్ వద్ద రిపోర్టు చేయాలని జీవీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు.

ఆకట్టుకున్న పాదుకా పట్టాభిషేకం హరికథాగానం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని పద్మావతి కళ్యాణవేదికపై శ్రీ ఆదిభట్ల నారాయణదాస కథాకరణ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో శ్రీ నారాయణ దాస 161వ జయంతోత్సవాలు జరిగాయి. ఇందులో భాగంగా గురువారం సువర్ణ హస్త కంకణ గ్రహీత విజయకుమారి భాగవతారిణి వారిచే పాదుకాపట్టాభిషేకంపై జరిగిన హరికథాగానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటీ, సంస్థ వారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయకుమారి హరికథాగానం రూపంలో భక్తులకు రామయణాన్ని వివరించారు.

బిషప్ ఇగ్నిషియస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



ఫాదర్ శౌరిరెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

గుంటూరు (విద్య), సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): స్థానిక నగరంపాలెంలోని బిషప్ ఇగ్నిషియస్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి ఫాదర్ అల్లం శౌరిరెడ్డిని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గోవిందు వేళాంగిణిరాజు తదితరులు సత్కరించారు.

ఎస్ఆర్ఎంలో గురుపూజోత్సవం

● పది మంది ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సెంటర్ (హైదరాబాద్) ప్రొఫెసర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకవృత్తిలో కొనసాగుతున్న గురువులందరూ దేశభక్తి, ఆలోచనాత్మక పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. తన గురువు డాక్టర్ ప్రఫుల్లచంద్రరే జీవితప్రస్థానాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్ఆర్ఎం యాజమాన్యం బోధనలో రాణిస్తున్న 10మంది ప్రొఫెసర్లకు అవుట్‌స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులను ప్రకటించింది. డాక్టర్ వీఎస్‌రావు ఫౌండేషన్ ఏటా డాక్టర్ హెచ్‌పీ తివారీ పేరిట అందజేసే పురస్కారాన్ని డాక్టర్ అనిర్బన్ ఘోష్‌కు లభించింది. వర్సిటీ ప్రోవీసీ సతీశ్‌కుమార్, విద్యాసంస్థల రీసెర్చ్(గ్రూప్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి.నారాయణరావు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిలో యూనిడో సహకారం విలువైనది

● కమిషనర్ పులి శ్రీనివాసులు



యూనిడో ప్రతినిధులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరాన్ని జాతీయ స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిపేలా ప్రజలకు మౌలిక వసతుల కల్పించేందుకు కృషి చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగరాభివృద్ధిలో యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యూనిడో) సహకారం ఎంతో విలువైందని ఆయన పేర్కొన్నారు. గురువారం నగరంలో యూనిడో సహకారంతో జరుగుతున్న పారిశుధ్య పనులను, సోలార్ ఫ్లోటింగ్ ప్లాంట్‌ని పరిశీలించడానికి వచ్చిన యూనిడో సంస్థ పెద్దలతో కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరాన్ని కాలుష్యరహిత నగరంగా మార్చడంలో యూనిడో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫండ్ (జీఈఎఫ్) సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. ఇప్పటికే సంగం జాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు, ఈ-ఆటోలకు నిధులు అందించిందని తెలిపారు. యూనిడో సహకారం వల్ల రానున్న కాలంలో గుంటూరును స్వచ్ఛ, కాలుష్యరహిత నగరంగా అభివృద్ధి చేసుకోవడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పారిశుధ్య విభాగంలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా జాతీయ స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో 3వ స్థానం, స్వచ్ఛ సర్వేక్షణ్ సూపర్ లీగ్ సిటీలలో స్థానం సాధించామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఐవీఆర్ఎస్‌లలో నూ జీఎంసీ ఉత్తమ స్థానాల్లో నిలిచిందని చెప్పారు. త్వరలో గుజరాత్, చండీగఢ్ నుంచి అధ్యయన బృందాలు కూడా రానున్నాయని, స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనల మేరకు హోం, క్లస్టర్, వర్మి, విండో కంపోస్ట్ తయారీ, ఎంఆర్ఎఫ్ సెంటర్ ఏర్పాటు చేశామని, యూనిడో అందించిన ఈ-ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ చేస్తున్నామన్నారు. బయో సిఎన్జీ ప్లాంట్, మాంస వ్యర్థాల ప్రాసెస్ యూనిట్, స్లాటర్ హౌస్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల జీఎంసీకి కేటాయించిన నల్లపాడు చెరువు అభివృద్ధిలో భాగంగా అందులో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నామన్నారు. ఈ సీజన్‌లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటేందుకు అధికార, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో మిషన్ గ్రీన్ గుంటూరు చేపట్టామని తెలిపారు. త్వరలో సమగ్ర కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, రానున్న కాలంలో యూనిడో నుంచి మరింత సహకారం అందించడం ద్వారా గుంటూరు నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుకుంటామని తెలిపారు. యూనిడో బృంద సభ్యులు మాట్లాడుతూ, గత పర్యటనకు ప్రస్తుతం నగరంలో అభివృద్ధికర మార్పులు గమనించామన్నారు. ప్రధానంగా పారిశుధ్య విభాగం పటిష్ఠం అవ్వడం ద్వారా నగరం సుందరంగా ఉందన్నారు. అలాగే రిజర్వాయర్లలో ఈ-ఆటోలకు చార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం వినూత్నంగా ఉందని, భవిష్యత్తులో నగరాభివృద్ధిలో యూనిడో నుంచి సంపూర్ణ తోడ్పాటు ఇస్తామని తెలిపారు. సమావేశంలో జీఎంసీ ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



కంకర తేలిన రోడ్డు



భారీ వాహనాల రాకతో కోతకు గురైన రోడ్డు



చుట్టుగుంట వైపు ప్రారంభంలో రోడ్డు దుస్థితి

వాహన చోదకులకు చుక్కలు

● గుంతలమయంగా మారిన చుట్టుగుంట లాల్‌పురం రోడ్డు

● ఇష్టారాజ్యంగా భారీ వాహనాలు రాకపోకలు

చుట్టుగుంట (గుంటూరు విద్య), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజలకు జాతీయ రహదారికి అనుసంధానం చేసే కీలకమైన చుట్టుగుంట లాల్‌పురం రోడ్డు అధ్వాన స్థితికి చేరింది. రోడ్డుకు ఇరువైపులా అనేకచోట్ల గోతులు పడటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఈ రోడ్డులో నిర్దేశించిన బరువు కంటే అధికలోడుతో భారీ వాహనాలు ప్రయాణిస్తుండడంతో పరిస్థితి మరింత దిగజారింది. చుట్టుగుంట నుంచి లాల్‌పురం మీదుగా జాతీయ రహదారి వైపు వెళ్లడానికి పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజలకు ఇదే అనువైన రోడ్డు. అటు విజయవాడ వైపుకు ఇటు తెనాలి, బాపట్ల, పొన్నూరు తదితర ప్రాంతాలకు వాహనాలు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి. అయితే కొన్ని నెలలుగా నిర్వహణా లోపం వల్ల అనేక చోట్ల గోతులు పడి రోడ్డు అధ్వానంగా తయారయింది. ఫలితంగా తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.



రోడ్డు పక్కన పడవేసిన గడ్డర్లు

భారీ వాహనాల కట్టడికి చర్యలేవి?

ఈ రోడ్డులో భారీ వాహనాల ప్రవేశాన్ని నిరోధించేందుకు తొలుత ఇరువైపులా గడ్డర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటిని తొలగించి పక్కన పడేయడంతో ఇసుక కంకర, గ్రావెల్ లోడుతో భారీ వాహనాలు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రోడ్డు మొత్తం గుంతలు పడిపోయింది. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహన చోదకులు , స్థానిక ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే

● 54 మందికి నేడు రెవెన్యూ కల్యాణమండపంలో అవార్డుల ప్రదానం

గుంటూరు(విద్య) సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల వివరాలను గురువారం ప్రకటించారు. గుంటూరు జిల్లాలో 18 మండలాలకు సంబంధించి మొత్తం 54మందిని మొత్తం ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. సీహెచ్ మంజులాదేవి గ్రేడ్-2 హెచ్‌ఎం, మున్సి పల్ కార్పొరేషన్ హైస్కూల్ శ్రామికనగర్ మంగళ గిరి, బి.రాజీవ్‌రత్న గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీ హెచ్ఎస్ నూతక్కి మంగళగిరి, ఎస్.శ్రీనివాసరావు గ్రేడ్-2 హెచ్‌ఎం ఎంపీఎల్‌హెచ్ఎస్, బీఆర్ నగర్ మంగళ గిరి, ఈపూరి అరుణ గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ ఎస్, చిర్రావూరు, తాడేపల్లి, కె.లాజర్ బాబు గ్రేడ్-2 హెచ్‌ఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నేతాజీ నగర్ పొన్నూరు, వై.శేషతల్ప సాయి గ్రేడ్-2 హెచ్‌ఎం జడ్పీహెచ్ఎస్ చింతలపూడి పొన్నూరు, తిరుమలేష్ గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్ తురకపాలెం గుం టూరు, ఎం.నాగేశ్వరరావు గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీ హెచ్ ఎస్ కొలకలూరు తెనాలి, పోతులూరి విజయ లక్ష్మీ, గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్ శేకూరు, కె శ్రీనివాసరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం ఎంపీపీఎస్ (బీసీ)పేరేచర్ల, బి.జగన్నాథనాయక్, పీఎస్ హెచ్‌ఎం ఏవీఆర్ రజకపేట తెనాలి, కొత్తపల్లి నాగజ్యోతి ఫిజిక్స్ అధ్యాపకురాలు, డైట్ బోయపాలెం తదితరు లు అవార్డులకు ఎంపికయ్యారు. అదేవిధంగా జిల్లేప ల్లి వెంకయ్య స్కూల్ అసిస్టెంట్(బీఎస్), జడ్పీహెచ్ ఎస్ వెనిగండ్ల, హమెదున్నీసా స్కూల్ అసిస్టెంట్ (బీఎస్), ఎంపీయూపీ (ఉర్దూ)నులకపేట, మంగళ గిరి, రామలీల తోట స్కూల్ అసిస్టెంట్ (బీఎస్), జడ్పీహెచ్ఎస్ ప్లస్-2 కొర్నెపాడు, కొనికి శ్రీనివాసరావు, స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లిషు), జడ్పీహెచ్ఎస్ మామిళ్లపల్లి, అవనిగడ్డ వెంకటరెడ్డి స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిషు), జడ్పీహెచ్ఎస్, గొట్టిపాడు, గుడిపూడి సత్యనారాయణ స్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్, మందడం, సీహెచ్ ప్రమీలాదేవి స్కూల్ అసిస్టెంట్ (హిందీ), జడ్పీహెచ్ఎస్, కొండపాతూరు, శంకరమంచి వరలక్ష్మీ, స్కూల్ అసిస్టెంట్(హిందీ), కేవీఆర్ జడ్పీస్కూల్ తుళ్లూరు, సీహెచ్ శివశంకరెడ్డి, స్కూల్ అసిస్టెంట్(గణితం), కేసీహెచ్ కొత్తరెడ్డిపాలెం, కె. జయరావు స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ డైరెక్టర్), జడ్పీహెచ్ఎస్ కొర్రపాడు, ఎస్ వెంకటరెడ్డి స్కూల్ అసిస్టెంట్(పీఎస్), జడ్పీహెచ్ఎస్ వెనిగండ్ల, ఎస్‌కే సలీమ్ స్కూల్ అసిస్టెంట్(పీఎస్), జడ్పీహెచ్ఎస్ వెనిగండ్ల, కన్నెగంటి శ్రీనివాసరావు, స్కూల్ అసి స్టెంట్(సోషల్), జడ్పీహెచ్ఎస్ ఏటుకూరు, తోకల ఆంజనేయులు స్కూల్ అసిస్టెంట్(సోషల్), జడ్పీ హెచ్ఎస్ ఉండవల్లి, ఆర్ విజయకుమారి స్కూల్ అసిస్టెంట్(తెలుగు), జడ్పీహెచ్ఎస్ దొప్పలపూడి పొ న్నూరు, యు.రామాదేవి, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల చౌత్రా గుంటూరు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డులకు ఎంపికయ్యారు.

సెకండరీ గ్రేడ్ టీచర్స్ విభాగంలో..

షేక్ అబ్దుల్ హనీఫ్ ఎంపీపీఎస్ మేడికొండూరు, మందా శ్రీదేవి ఎంపీపీఎస్ స్వర్ణాంధ్రానగర్ గుంటూ రు, ఎస్ కోటేశ్వరమ్మ, ఎంపీపీఎస్ దుగ్గిరాల, ఎండీ కరీముల్లా ఎంపీపీ ఎస్ ఈమని, ఎం మోహనకృష్ణ, ఎంపీపీఎస్ మోరం పూడి, పల్లెం సాంబశివరావు ఎంపీపీఎస్ వడ్డేశ్వరం, ఎ.హరివీరప్రసాద్ ఎంపీపీఎస్ జీఎంపీ కొలకలూరు, పి.శ్రీధర్, ఎంపీయూపీఎస్, లేమల్లెపాడు, డి.ఉమా దేవి, మోడల్ ప్రైమరీ స్కూల్ వల్ల భాపురం, దాసరి అలివేలు కుమారి, ఎంపీపీఎస్ కొల్లిపర, పి.శ్రీనివాస మూర్తి ఎంపీపీఎస్ (ప్రైమరీ), వెజండ్ల, ఎంపీఎస్ లక్ష్మీకుమారి ఎంపీపీఎస్ (బీఎఫ్ఎస్), వేజండ్ల, ఎం జ్యోతి ఎంపీపీఎస్ (కాకుమాను), బి.కృష్ణకిషోర్, ఎంపీపీఎస్ దాసరిపాలెం, వి.వినోద్, ఎంపీపీఎస్ సరిపూడి మేడికొండూరు, ఎస్.కోటేశ్వరరావు, ఎంపీపీఎస్ రాయపూడి తుళ్లూరు, సీహెచ్ ఆదినారాయణ, ఎంపీపీఎస్ నెక్కల్లు, కె.సైదానాయక్, ఎంపీఎల్ (ఏపీఎస్‌పీ), మంగళగిరి, జి.సుందరరాజు, ఎంపీపీ ఎస్ చినకాకాని, కె.సుధారాణి, ఎంపీపీఎస్ వరగాని, పోషడపు స్వాతి, ఎంఈఎస్ చెంచుపేట తెనాలి, పి.రజియాబేగం, ఎంపీపీఎస్-74, చిన్నబజారు గుం టూరు, ఎ.నాగమణి ఎన్ఎస్ఎస్ఎం హెచ్ఎస్ తెనా లి, బి.సమత, ఎంపీపీఎస్ మోడల్ స్కూల్, పుల్లడి గుంట తదితరులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. శుక్రవారం ఉదయం 10గంటలకు గుంటూరు నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని రెవె న్యూ కల్యాణ మండపంలో అవార్డు ప్రదానం నిర్వ హిస్తామని డీఈవో సీవీ రేణుక తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు ఉదయం 9గంటలకు వచ్చి రిజి స్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె సూచించారు.

ఎస్ఆర్ఎంలో ఘనంగా గురుపూజోత్సవం

● పది మంది ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ ఎం యూనివర్సిటీలో గురువారం సాయంత్రం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సెంటర్ (హైద్రాబాద్) ప్రొఫెసర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవప్రదమైన అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న గురువులందరూ దేశభక్తి, ఆలోచనాత్మక పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. తన గురువైన డాక్టర్ ప్రఫుల్లచంద్ర రే జీవిత ప్రస్థానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ సీహెచ్ సతీశ్‌కుమార్, ఎస్ఆర్ఎం విద్యా సంస్థల రీసెర్చ్ (గ్రూప్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.నారాయణరావులు ప్రసంగించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఎస్ఆర్ఎం యాజమాన్యం బోధనలో రాణిస్తున్న పదిమంది ప్రొఫెసర్లకు అవుట్‌స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులను ప్రకటించింది. వీఎస్‌రావు ఫౌండేషన్ ఏటా హెచ్‌పీ తివారీ పేరిట అందజేసే పురస్కారాన్ని అనిర్బన్ ఘోష్‌కు లభించింది. వీరందరికీ అవార్డు కింద రూ.50వేల నగదు పారితోషకం, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్‌కుమార్, హెచ్ఆర్ డైరెక్టర్ సామల ఐజక్, శివరంగన్, రేవతీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌పీ తివారీ పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ అనిర్బన్ ఘోష్

శాకాంబరి అలంకరణలో గణనాథుడి దర్శనం



గుంటూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): వాసవీ యూత్ ఆధ్వర్యంలో ఏటుకూరు రోడ్డులోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం ఎదుట గణపతి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రోజుకో అలంకరణలో గణనాథుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. గురువారం గణనాథుడు శాఖాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. టమోటాలు, వంకాయలు, సొరకాయలు, ఇలా అనేక రకాల కూరగాయల అలంకరణలతో ఉన్న గణనాధుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు

తాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు



మురుగు కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో తాగునీటి సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాపై ఫిర్యాదులు అందితే యుద్ధప్రాతిపదికన స్పందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం కమిషనర్ రెడ్ల బజార్, పాత గుంటూరు, కుందుల రోడ్, జేకేసి కాలెజి రోడ్, శ్రీనివాస రావు తోట తదితర ప్రాంతాల్లో పర్యటించి, తాగునీటి సరఫరాపై అందిన ఫిర్యాదులను, పారిశుధ్య పనులను, రోడ్ల ఆక్రమణలను, అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసరావుతోటలో తాగునీటి సరఫరాపై అందిన ఫిర్యాదును నేరుగా పరిశీలించి మాట్లాడుతూ, నగరంలో తాగునీటి సరఫరా పైప్ లైన్లు ఎక్కడైనా డ్రైన్లలో ఉంటే వాటిని వెంటనే సరి చేయాలన్నారు. వార్డు సచివాలయాల వారీగా ఎమినిటీ కార్యదర్శులు తప్పనిసరిగా తాగునీటి సరఫరా సమయంలో శ్యాంపిల్స్ తీయాలని ఆదేశించారు. పైప్ లైన్లకు లీకులు లేదా కలుషిత నీటి సరఫరాను గుర్తిస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీనివాసరావుతోటలో పారిశుధ్య పనులపై అసంతృప్తి వ్యక్తం చేసి, మెరుగైన పనితీరు ఉండాలని శానిటేషన్ కార్యదర్శి, ఇన్స్పెక్టర్‌ని ఆదేశించారు. శ్రీనివాసరావుతోట 60 అడుగుల రోడ్డు, కుందుల రోడ్‌లలో ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను శ్రీనివాసులు. ఆదేశించారు.

తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు



గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కంచర్ల శ్రీనివాసరావు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): తెలుగు వాడుక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి అని భక్త రామదాసు పదోతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎస్ఎస్‌వీ పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ, కొద్ది మంది పండితులకే పరిమితమైన గ్రాంథిక భాషను ప్రజల వాడుక భాషగా మార్చేందుకు గిడుగు విశేష కృషి చేశారన్నారు. మార్పును ఆపలేనప్పటికి మాతృభాషను పరిరక్షించేందుకు అన్ని రకాలు పరిశోధనలు జరగాలని చెప్పారు. మాతృభాషను అభ్యసించేలా విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న భాషల్లో తెలుగు ఉండటం బాధాకరమని అన్నారు. భాషను తల్లిలా కాపాడుకునేందుకు వర్తమాన సమాజం కృషి చేయాలని చెప్పారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి ఆయన పూలమాలలతో కంచర్ల శ్రీనివాసరావు నివాళులర్పించారు.

పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్ళు పంపణీ చేస్తున్న రామకృష్ణప్రభు తదితరులు

గుంటూరు(విద్య),సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): స్థానిక సంగడిగుంటలోని బాపూజీ విద్యాసంస్థలో శ్రీ బాలల సేవా సమితి, గుంటూరు ఆధ్వర్యంలో గురువారం పేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. బాబూజీ విద్యాసంస్థల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు, శ్రీ బాలల సేవా సమితి ఫౌండర్ చైర్మన్ కర్పూరపు గోవర్ధిని తదితరుల ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, వస్త్రదానం చేయడం హర్షణీయమని కర్పూరపు రామకృష్ణ పేర్కొన్నారు. శ్రీ బాలల సేవా సమితి ఫౌండర్ చైర్మన్ కర్పూరపు గోవర్ధిని మాట్లాడుతూ, విద్యార్థులకు తమ వంతుగా ప్రతి నెలా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రేమాండ్స్ సంస్థ అధినేత త్రిపురమల్లు అరుణ్, ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, రమాదేవి, సుభద్ర, వాణి వెంకట్, రాధిక, కమల, నిర్మల, విజయలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

రూల్ 66 నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
E.P.No. 184 / 2018 in O.S.No.1199 / 2010
బిట్వీన్:
కర్పూరపు ఝాన్సీ ...డి. హెచ్. ఆర్.
మరియు
అళ్ళ దుర్గా మహాలక్ష్మీ(మైనర్)వగైరాలు ..జె.డి.ఆర్స్ టు,
JDR-4:గోలి నాగసత్యవతి,W/o.వెంకట సుబ్బయ్య
JDR-5:అళ్ళ లీలా అనసూయ, W/o.వెంకట రత్నారావు,
JDR-6:అళ్ళ కార్తీక్,S/o.వెంకట రత్నారావు,
JDR-7:అళ్ళ సాయిచరణ్,S/o.వెంకట రత్నారావు,
అందరి నివాస డోర్.నెం.25-12-81, శ్రీనివాస రావు తోట, 7వ లైను, గుంటూరు.
పై నెంబరు ఇ.పి. లోని 4 టు 7 జె.డి.ఆర్స్ అయిన మీకు రూల్ 66 నోటీసు నిమిత్తం ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ది.25-09-2025కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీపరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ:25-09-2025
జూపూరి రంగరాజు, జూపూరి యజ్ఞదత్,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్స్, రైలుపేట, గుంటూరు. సెల్: 9848391848

విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు
సుమేధ హైస్కూల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
నర్సరి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం
3వలైను, N.G.G.O'S కాలని, మెయిన్‌రోడ్, గుంటూరు-522004
ఏ.టి. అగ్రహారం, 7వలైను, యస్‌బిఐ బ్యాంక్ దగ్గర, గుంటూరు
0863 - 2228599, 888 558 4154, 888 556 4154


కన్నతండ్రే కాలయముడు


హత్యకు గురైన మోక్షిత, వర్షిణి, శివధర్మ (ఫైల్)

ముగ్గురు పిల్లలను చంపి తానూ ఆత్మహత్య

ఎర్రగొండపాలెం రూరల్, నాగర్‌కర్నూల్/వెల్దండ/ఉప్పునుంతల/కల్వకుర్తి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కన్న బంధం మాటున క్రూరత్వం దాగుందని తెలియదా ముక్కుపచ్చలారని పిల్లలకు! వేలు పట్టి నడిపించే నాన్నే కాలయముడు అవుతాడని ఊహించి ఉండరు ఆ చిన్నారులు! ఓ తండ్రి పేగుబంధాన్ని మరిచి తన ముగ్గురు పిల్లలనూ పాశవికంగా చంపిన దారుణ ఘటన నాగర్‌కర్నూలు జిల్లాలో వెలుగుచూసింది. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్త వెంకటేశ్వర్లు(38) మేనమరదలు దీపికను 12ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వారికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), కుమారుడు శివధర్మ (4) ఉన్నారు. భార్యతో గొడవపడిన వెంకటేశ్వర్లు గత నెల 30న ముగ్గురు పిల్లలను బైక్‌పై ఎక్కించుకుని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీంతో దీపిక తన భర్త, పిల్లలు అదృశ్యమయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టగా వెంకటేశ్వర్లు 31న శ్రీశైలం మీదుగా నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట సమీపంలోని హాజీపూర్ చౌరస్తా వరకు వచ్చినట్లు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు. ఆ క్రమంలో పిల్లలు ఒక్కొక్కరుగా తండ్రితో పాటు బైక్‌పై కనిపించకపోవడం ఆందోళన రేకెత్తించింది. పోలీసులు వెల్దండ మండలం పెద్దాపూర్ దగ్గర వెంకటేశ్వర్లు మృతదేహాన్ని బుధవారం గుర్తించారు. అతడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పిల్లల జాడ కోసం సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా జల్లెడ పట్టారు. చారకొండ మండలం జూపల్లి వచ్చేసరికి వెంకటేశ్వర్లుతో పెద్దకూతురు మోక్షిత ఒక్కతే ఉంది. ఆ తర్వాత వెంకటేశ్వర్లు ఒంటరిగా కల్వకుర్తి పట్టణానికి చేరుకున్నాడని నిర్ధారణకు వచ్చారు. దాంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి జాతీయ రహదారికి ఇరువైపులా గాలించారు. గురువారం మధ్యాహ్నం ఉప్పునుంతల మండలం సూరాపూర్ తండా వద్ద వర్షిణి, శివధర్మల మృతదేహాలు, కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో మోక్షిత మృతదేహం పూర్తిగా కాలిపోయిన స్థితిలో లభ్యమయ్యాయి. వెంకటేశ్వర్లు ఒక్కోచోట పిల్లలను హతమారుస్తూ వచ్చినట్లు తేలింది. పురుగులమందు తాగించి చంపి, తర్వాత పెట్రోల్ పోసి దహనం చేశాడని భావిస్తున్నారు. వెల్దండ, ఉప్పునుంతల, కల్వకుర్తి మండలాల పోలీసులు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించారు. ప్రకాశం జిల్లా నుంచి ప్రత్యేక పోలీసు బృందం అచ్చంపేట చేరుకుంది.

లోకం తీరు



ఏబీసీ చైర్మన్‌గా కరుణేష్ బజాజ్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్ (ఏబీసీ) చైర్మన్‌గా ఐటీసీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్స్) కరుణేష్ బజాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. పాతికేళ్లకు పైగా ఐటీసీలో వివిధ హోదాల్లో పనిచేశారు. పలు బ్రాండ్లు దేశవ్యాప్తంగా విస్తృత గుర్తింపు పొందడంలో ఆయన కృషి ఉంది. ఐటీసీ కంటే ముందు భారతీ రిటైల్ లిమిటెడ్ (భారతీ-వాల్‌మార్ట్ జేవీ)లో 'హెడ్ ఆఫ్ బ్రాండ్స్'గా పనిచేశారు. ఏబీసీ డిప్యూటీ చైర్మన్‌గా బెన్నెట్ అండ్ కోల్‌మన్ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహిత్ జైన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

8 ఏళ్ల తర్వాత తప్పు దిద్దుకున్నారు: ఖర్గే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: 'ఒకే దేశం ఒకే పన్ను' పేరిట ఇప్పటి వరకూ 'ఒకే దేశం 9 పన్నుల' విధానాన్ని అమలు చేశారని, ఎనిమిదేళ్ల తర్వాత తప్పును గ్రహించి సరిదిద్దుకునే ప్రయత్నం చేశారని కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ మార్పులపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ఎక్స్‌లో ఈ మేరకు స్పందించారు. రైతుల మీద కూడా (36 రకాల వ్యవసాయ ఉపకరణాలపై) పన్ను వేశారని, మొత్తం జీఎస్టీ రాబడిలో 64% పేదలు, మధ్యతరగతి ప్రజల నుంచి వస్తోందని తెలిపారు. మోదీ సర్కారు కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 నుంచి 22 శాతానికి తగ్గించి సంపన్నులకు మరింత లబ్ధి చేకూర్చిందని ఖర్గే దుయ్యబట్టారు. జీఎస్టీ సరళీకరణ, శ్లాబుల తగ్గింపు మంచి నిర్ణయమని, అయితే, దీనికి 8 ఏళ్లు ఎందుకు పట్టిందని మాజీ ఆర్థికమంత్రి చిదంబరం ప్రశ్నించారు.

లబ్ధిని వినియోగదారులకు అందించండి

» జీఎస్టీ తగ్గింపుపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పరిశ్రమ వర్గాలకు పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే అతిపెద్ద పన్ను సంస్కరణ అని, దీన్ని 'గేమ్ ఛేంజర్'గా అభివర్ణించారు. 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ఈ సంస్కరణలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దాదాపు అన్ని రంగాల్లో డిమాండ్ పెరుగుతుందని, ఫలితంగా పెట్టుబడులు పెరుగుతాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. స్వదేశీ వస్తువుల విక్రయాలను భారీగా ప్రోత్సహించాలని పరిశ్రమ వర్గాలను కోరారు. గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఆ మంత్రులపై క్రిమినల్ కేసులు

కేంద్రమంత్రుల్లో 40% మంది వీరే.. రాష్ట్రాల్లో 47%మందిపై నేరాభియోగాలు

» కొందరిపై హత్య, హత్యాయత్నం వంటి తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలు
» ఏపీ కేబినెట్‌లోని 25 మందిలో 22 మందిపై కేసులు
» తెలంగాణలోని 15మంది మంత్రుల్లో 11 మందిపైనా..
» తొలి పది మంది బిలియనీర్లలో ఆరుగురు తెలుగువాళ్లే
» సంపన్నుల జాబితాలో చంద్రబాబు, లోకేశ్ 3, 7 స్థానాల్లో: ఏడీఆర్ నివేదిక


ఆస్తులు, అప్పుల్లో పెమ్మసాని టాప్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర మంత్రివర్గంలోని 72 మందిలో 40శాతం మంత్రులపైనా, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 643 మంది మంత్రుల్లో 47 శాతం మంది మంత్రులపైనా క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గ సభ్యులతోపాటు దేశంలో 27 రాష్ట్ర అసెంబ్లీలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల మంత్రుల నేపథ్యాన్ని వారు సమర్పించిన అఫిడవిట్ల ద్వారా ఏడీఆర్ సేకరించింది. గురువారం ఆ వివరాలను వెల్లడించింది. వీరిలో 47 శాతం మంది తనపై క్రిమినల్ కేసులు ఉన్నట్టు పేర్కొన్నారని తెలిపింది. ఏపీ అసెంబ్లీలో 25 మంది మంత్రులు ఉండగా, 22 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపింది. వారిలోనూ 14 మందిపై తీవ్రమైన కేసులు ఉన్నాయని తేల్చింది. తెలంగాణలో కూడా 15 మంది మంత్రుల్లో 11 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, వారిలో ఆరుగురిపై తీవ్రమైన క్రిమినల్ నేర ఆరోపణలు ఉన్నాయని ఏడీఆర్ వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గంలో పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన 72 మంది మంత్రులు ఉన్నారు. వారిలో 29 మంది క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. 19 మంది మంత్రులపై అత్యంత తీవ్రమైన నేర అభియోగాలు ఉన్నాయి. రాష్ట్రాల అసెంబ్లీల్లో 643 మంది మంత్రులు ఉన్నారు. వారిలో 302 మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని వెల్లడించారు. వీరిలో 174 మంది మంత్రులు హత్య, హత్యాయత్నం, అపహరణ, మహిళలపై నేరాలు వంటి అత్యంత తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.

పార్టీలవారీగా..

రాష్ట్రాల్లో బీజేపీకి చెందిన 336 మంది మంత్రుల్లో 136 మందిపై, కాంగ్రెస్ కు చెందిన 61 మంది మంత్రుల్లో 13 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 40 మంది మంత్రుల్లో 13 మందిపై, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 16 మందిలో 11 మందిపై, సీపీఎంకు చెందిన పది మంది మంత్రుల్లో ఆరుగురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.

ఆస్తుల లెక్కలు..

రాష్ట్రాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న మొత్తం మంత్రుల ఆస్తుల విలువ రూ.23,929 కోట్లు. కేంద్ర, రాష్ట్రాల్లో కలిపి చూస్తే మొత్తం 36 మంది మంత్రులు ఒక్కొక్కరి ఆస్తి రూ.100 కోట్లకు పైగానే ఉంటుంది. సగటున కేంద్ర, రాష్ట్ర మంత్రుల ఆస్తి విలువ రూ.37.21 కోట్లు. 30 రాష్ట్ర అసెంబ్లీల్లో 11 అసెంబ్లీల్లో వందకోట్లకు పైగా ఆస్తులున్న మంత్రులు ఉన్నారు. కర్ణాటకలో అత్యధికంగా ఎనిమిది మంది మంత్రులు రూ.100 కోట్లకు పైగా ఆస్తులను సమీకరించారు. ఆ తర్వాతి స్థానం ఏపీ, మహారాష్ట్రలకు దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ మంత్రుల్లో ఆరుగురి ఆస్తులు రూ.100 కోట్లకు పైనే. తెలంగాణ మంత్రుల్లో ఇద్దరు మాత్రమే రూ.100 కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నారని తెలిపింది.

టాప్‌లో బీజేపీ..

పార్టీల వారీగా చూస్తే బీజేపీలోనే అత్యధికంగా 14 మంది రూ.100 కోట్లకు పైగా ఆస్తులున్న మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ లో 61 మంది మంత్రుల్లో 11 మంది బిలియనీర్లు. మూడోస్థానం తెలుగుదేశం పార్టీది. కేంద్ర, రాష్ట్ర మంత్రుల వారీగా చూస్తే దేశంలో అత్యధిక ఆస్తులున్న పదిమంది మంత్రుల్లో గుంటూరు పార్లమెంట్ సభ్యుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.5,705 కోట్లు. ఆ తర్వాత స్థానంలో ఉన్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు రూ.1,413 కోట్ల మేరకు ఆస్తులు ఉన్నాయి. మూడోస్థానంలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు ఆస్తుల విలువ రూ.931 కోట్లు. నాలుగో స్థానంలో ఉన్న ఏపీ మంత్రి నారాయణ ఆస్తులు రూ.824 కోట్లు. ఐదో స్థానంలో ఉన్న కర్ణాటక మంత్రి సురేశ్ కు రూ.648 కోట్ల ఆస్తులున్నాయి. ఆరో స్థానంలోని తెలంగాణ మంత్రి గడ్డం వివేకానంద్ ఆస్తుల విలువ రూ.606 కోట్లు. ఏడో స్థానంలో ఉన్న ఏపీ మంత్రి లోకేశ్ ఆస్తుల విలువ రూ.542 కోట్లు. ఎనిమిదో స్థానంలో ఉన్న మహారాష్ట్ర మంత్రి మంగళ్ ప్రభాత్ లోఢా ఆస్తుల విలువ రూ.447 కోట్లు. తొమ్మిదో స్థానంలోని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆస్తుల విలువ రూ.433 కోట్లు. పదో స్థానంలోని మధ్యప్రదేశ్ కు చెందిన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆస్తుల విలువ రూ.424 కోట్లు. కాగా, అతితక్కువ ఆస్తులున్న పదిమంది మంత్రుల్లో త్రిపురకు చెందిన శుక్ల చరణ్ నోషియాకు కేవలం రూ.2 లక్షలు మేరకు మాత్రమే ఆస్తులు ఉండడం గమనార్హం. కాగా, ఆస్తులతోపాటు అత్యధిక అప్పులు ఉన్న మంత్రుల్లో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. ఆయన అప్పుల విలువ 1,038 కోట్ల మేరకు ఉన్నాయి. ఏపీ మంత్రి నారాయణ అప్పుల విలువ 190 కోట్లు ఉంటుందని ఏడీఆర్ తెలిపింది.


కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర నివాసంపై మళ్లీ ఈడీ దాడులు

బెంగళూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పీ నివాసంపై ఈడీ అధికారులు మరోసారి దాడులు నిర్వహించారు. చెళ్లకెరె నగరంలోని ఆయన నివాసంలో తనిఖీలు జరిపారు. బ్యాంకు ఖాతాలలో ఉన్న రూ.55 కోట్లను జప్తు చేశారు. ఎమ్మెల్యే వీరేంద్ర అక్రమ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఈడీ అధికారులు గుర్తించి, ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన ఈడీ కస్టడీలో ఉన్నారు. విచారణలో సేకరించిన సమాచారం ఆధారంగా బుధవారం మరోసారి దాడులు నిర్వహించారు. 5విలాసవంతమైన కార్లను, బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.55కోట్లను జప్తుచేశారు. వీరేంద్ర తక్కువ సమయంలోనే ఏకంగా రూ.2వేల కోట్లు సంపాదించారని ఈడీ గుర్తించింది. దుబాయిలో ఉన్న ఆయన సహచరులు కూడా ఇదే దందా సాగిస్తున్నట్లు గుర్తించారు.

ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ ఆర్మనీ కన్నుమూత

మిలన్, సెప్టెంబరు 4: ఇటలీకి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ జియోర్గియో ఆర్మనీ కన్నుమూశారు. ఆయన వయసు 91 ఏళ్లు. తాను నెలకొల్పిన జియోర్గియో ఆర్మనీ ఫ్యాషన్ హౌస్ 50 ఏళ్ల ఉత్సవాన్ని ఈ నెలలో నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్న సమయంలోనే ఆయన తుది శ్వాస విడిచారు. సాధారణ ఇటాలియన్ ప్యాంటు, షర్టు వంటి రెడీమేడ్ దుస్తులతో వ్యాపారాన్ని ప్రారంభించి 10 బిలియన్ డాలర్ల సామ్రాజ్యంగా విస్తరించారు. సౌందర్య దృష్టిని వ్యాపారం గా మార్చడంలో విజయం సాధించిన పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. 1934 జూలై 11న పియాసెంజా అనే చిన్న పట్టణంలో జన్మించిన ఆయన తొలుత ఓ డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో పనిచేశారు.

గురువుకు పట్టం



రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురి ఎంపిక

- ప్రొఫెసర్ల విభాగంలోనూ ముగ్గురికి చోటు
- జిల్లాస్థాయిలో 33 మంది టీచర్లకు దక్కనున్న సత్కారం
- నేడు టీచర్స్ డే సందర్భంగా అవార్డుల అందజేత

ఓ విద్యార్థి పరిపూర్ణమైన వ్యక్తిగా మారడానికీ గురువు పాత్రే అత్యంత కీలకం. సమాజం సరైన రీతిలో నడక సాగించాలన్నా, పురోగమించాలన్నా గురువుల ప్రోత్సాహం ఎంతో అవసరం. ఇంతటి సమున్నత వ్యక్తిత్వం కలిగిన ఉపాధ్యాయులను భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజైన సెప్టెంబరు 5న గౌరవించుకోవడం అనాదిగా వస్తోంది. శుక్రవారం టీచర్స్ డేను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు సన్మానం జరగనుంది. రాష్ట్రస్థాయిలో ముగ్గురు ఉపాధ్యాయులకు, జిల్లాలో 33 మంది టీచర్లకు సన్మానం జరగనుంది. కళాశాల స్థాయిలో కూడా జిల్లా నుంచి ముగ్గురు ప్రొఫెసర్లను ప్రభుత్వం ఎంపిక చేసింది. రాష్ట్రస్థాయిలో అవార్డు దక్కించుకోవడంపై గురువులు ఆనందం వ్యక్తం చేశారు.

-(బాపట్ల/ పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆంధ్రజ్యోతి)

సర్వీస్‌కు గుర్తింపు దక్కింది

30 సంవత్సరాల సర్వీస్‌కు ఈ అవార్డు ద్వారా గుర్తింపు దక్కినట్లయింది. రాష్ట్రస్థాయిలో ఫార్మసీ విభాగంలో ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉంది. ఫార్మసీ కళాశాలలో 10 ప్రయోగాలకు పేటెంట్స్ వచ్చాయి. పరిశోధనా విభాగంలో ఎన్నో మైలురాళ్లను మా కళాశాల చేరుకుంది. 105 మాస్టర్ ప్రాజెక్టులను సూపర్‌వైజ్ చేశాం. 25 మంది పీహెచ్‌డీ స్కాలర్స్‌ను గైడ్ చేయడం మరింత ఆనందాన్నిచ్చింది. రీసెర్చ్ పేపర్ల ప్రచురణ, సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు కండక్ట్ చేయడం ఇలా ప్రతి దశలోనూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నాం. భవిష్యత్తులో మరెన్నో నూతన ఆవిష్కరణలకు ఈ అవార్డు కచ్చితంగా ప్రేరణనిస్తుంది



--గోపాల కృష్ణమూర్తి, బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ప్రిన్సిపాల్

మరింత ఉత్సాహంగా



అగ్రికల్చర్ విభాగంలో ప్రభుత్వం ఉత్తమ ప్రొఫెసర్ అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉంది. నేను చదువుకుంది బాపట్ల ఏజీ కళాశాలలోనే. ఇక్కడే ప్రొఫెసర్‌గా పనిచేయడం అరుదైన గౌరవం కాగా ఈ అవార్డు అందుకోవడం దానిని రెట్టింపు చేసింది. ఇలాంటి గుర్తింపు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగపడుతుంది.

--కే జయలలిత, ప్రొఫెసర్ ఆఫ్ క్రాప్ సైకాలజీ, ఏజీ కళాశాల బాపట్ల

ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నన్ను ఎంపిక చేయటం నాపై మరింత బాధ్యతను పెంచింది. నేను ఉపాధ్యాయురాలిగా పనిచేయడమే కాకుండా కవయిత్రిగా పరిశోధకురాలిగా రాణిస్తున్నాను. రాష్ట్రంలో 18 లక్షల మంది విద్యార్థులు నేను రూపొందించిన 1, 2, 9 తరగతుల తెలుగు పాఠ్యపుస్తకాలనే అభ్యసిస్తున్నారు.

--భద్రావతి, చేబ్రోలు చీలిపాలెం మండల పరిషత్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు

చాలా సంతోషంగా ఉంది



నేను తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితుల్లో మాతృభాషను పది కాలాల పాటు వర్ధిల్లేలా చేయడమే పెద్ద సవాలు. ఈ దిశగా నేను చేస్తున్న కృషికి తగిన గుర్తింపు దక్కింది. పిల్లల కోసం తెలుగు పలుకు అనే పుస్తకం రాశాను. తెలుగుకు సంబంధించి నెలనెలా క్విజ్ పెట్టి ప్రోత్సాహం కోసం పిల్లలకు బహుమతులు ఇస్తున్నాను. పిల్లలకు కథల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూస్తున్నాను. తెలుగుకు సంబంధించి భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయడానికి నేను ఈ రోజు అందుకోబోయే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మరింత ప్రేరణగా ఉండనుంది.

--జే ప్రతాప్, తెలుగు ఉపాధ్యాయుడు, తిమ్మాపురం జడ్పీ హైస్కూల్

ఇక్కడే చదువుకుని.. ప్రొఫెసర్‌గా

బాపట్ల ఏజీ కళాశాలలోనే నేను చదువుకున్నాను. 15 ఏళ్లుగా ఇక్కడే ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాను. నలుగురు పీహెచ్‌డీ స్టూడెంట్స్, 20 ఎమ్మెస్సీ అగ్రికల్చరల్ విద్యార్థులకు గైడ్ చేశాను. జన్యుశాస్త్ర పరిశోధనలకు సంబంధించి విదేశాలలో ప్రజంటేషన్ ఇచ్చాం. అమెరికాలో మూడు నెలల ట్రైనింగ్ ప్రోగ్రాంకు హాజరయ్యాను. వందకు పైగా పరిశోధనా పత్రాలను దేశ విదేశీ జర్నల్స్‌లో ప్రచురించే అవకాశం నాకు దక్కింది. 2016లో అప్పటి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా యూనివర్సిటీ ఉత్తమ ప్రొఫెసర్‌గా అవార్డు అందుకున్నాను. ఇప్పుడు మళ్లీ ఆయన చేతుల మీదుగానే రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రొఫెసర్‌గా సత్కారం అందుకోవడం ఆనందంగా ఉంది



--లాల్ అహ్మద్ మహమ్మద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, ప్రొఫెసర్ ఏజీ కళాశాల, బాపట్ల

ప్రయోగాల ద్వారా బోధన

బయాలజికల్ సైన్స్‌ను బోధిస్తున్న నాకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు దక్కడం ఆనందంగా ఉంది. సైన్స్ అంటేనే ప్రయోగం. ప్రతి విషయాన్ని పిల్లలకు ఆ విధంగానే బోధించడం నాకు ఇష్టం. ఇక్కడ చదువుకునే పిల్లలను చాలా చోట్ల సైన్స్ సెమినార్‌లకు హాజరయ్యే విధంగా చేశాను. అంతే కాకుండా జాతీయ స్థాయి వేదికలపై కూడా ఇక్కడి విద్యార్థులు చేసిన ప్రయోగాలకు చోటు దక్కింది. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించే దిశగా మరింత వినూత్నంగా అడుగులేయడానికి ఈ అవార్డు ఓ ప్రేరణగా నిలవనుంది. ఇంతటి గౌరవం ఇచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు



--కె. మోహనాంజలి, బయాలజీ టీచర్, మక్కెనవారిపాలెం జడ్పీ హైస్కూల్

మహిళా కమిషన్ శిక్షణకు అధికారులను పంపండి..!

● సీఎస్ విజయానంద్‌ను కోరిన చైర్‌పర్సన్ రాయపాటి శైలజ


సీఎస్ విజయానంద్‌కు మొక్కను అందజేస్తున్న రాయపాటి శైలజ

గుంటూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాష్ట్రం తరఫున అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ సీఎస్ విజయానంద్‌ను కోరారు. వెలగపూడిలోని సచివాలయంలో గురువారం ఆమె సీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల రక్షణ, చట్టాలు, భద్రతపై అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. జాతీయ మహిళా కమిషన్, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమానికి రాష్ట్రం నుంచి అధికారులతో పాటు పోలీసు అధికారులను నామినేట్ చేయాలని ఆమె కోరారు. సెప్టెంబరు 12 నుంచి 14 వరకు డామన్ డయ్యూలో జరుగుతున్న జాయింట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి అధికారులు హాజరయ్యేలా జాతీయ మహిళా కమిషన్ చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ శిక్షణలో పౌర, పోలీసు అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, మహిళా సంక్షేమ పథకాలు, చట్టాల అమలులో మెరుగుదల, అలాగే బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ వంటి కొత్త చట్టాలపై ఉన్నతాధికారులకు అవగాహన కల్పిస్తారని రాయపాటి శైలజ సీఎస్‌కు వివరించారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి

గుంటూరు సిటీ, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి సూచించారు. గురువారం గుంటూరులోని కృషిభవన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో ప్రతి రోజూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం మార్కెటింగ్ సీనియర్ థిమాటిక్ లీడ్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులు సాగుచేస్తున్న అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, ఇతర ఆహార పదార్థాలకు నాణ్యమైన ధరలకు మార్కెటింగ్ సదుపాయం కలగనుందని అన్నారు. రబీలో రూపొందించాల్సిన ప్రకృతి వ్యవసాయ ప్రణాళికపై కూడా ఈ సందర్భంగా చర్చించారు. డీఆర్‌డీఏ పీడీ తలారి వెంకట విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో మునగ పంట పీకేఎం రకం సాగు చేసే రైతులకు మహిళా సంఘాల గ్రూప్ ద్వారా డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాంకర్ గోపి, మార్కెటింగ్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ లోకేష్, జిల్లా అడిషనల్ డీపీఎం సత్యనారాయణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రాజెక్టు జిల్లా మేనేజర్ రాజకుమారి, చిత్రంలో డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి తదితరులు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

ప్రకాశం బ్యారేజి దిగువకు 6 వేల 525 క్యూసెక్కులు

● డెల్టా కాలువలకు 17వేల 505 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను తగ్గించడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి స్వల్పంగా కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు బ్యారేజి ఎగువన ఉన్న కీసర, మున్నేరు, వెలగలేరు, తదితర ప్రధాన వాగుల నుంచి 24 వేల 030 క్యూసెక్కుల వరదనీరు గురువారం ఇన్‌ఫ్లోగా నమోదవుతున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం నమోదు అవుతుండగా దిగువకు 6వేల 525 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 9 వేల 928 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 7 వేల 247 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్ కాలువకు 150 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.

పశ్చిమ డెల్టాకు 7427 క్యూసెక్కులు

దుగ్గిరాల, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకు 7427 క్యూసెక్కులనీరు గురువారం విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 18,125 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హై లెవెల్ ఛానల్‌కు 296 క్యూసెక్కులు, రేపల్లె కాల్వకు 1748, తూర్పు కాల్వకు 699, పశ్చిమ కాల్వకు 267, నిజాంపట్నం కాల్వకు 500, కొమ్మమూరుకాల్వకు 3080 క్యూసెక్కులనీరు, విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వేలంలో 647 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు, కాయ ఒకేధరలు పలికాయి. క్వింటాల్‌కు కనిష్టధర రూ.10,350, గరిష్టధర రూ.10,450, మోడల్‌ధర రూ.10,350 పలికాయి.

రేపు చలో విజయవాడ

మంగళగిరి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 6వ తేదీన విజయవాడలో ధర్నా జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్ తెలిపారు. ఈ మేరకు చలో విజయవాడ పోస్టర్లను మంగళగిరి ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ధర్నాలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంగళగిరి కార్యదర్శి మున్నా, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు చిలువూరులో విద్యుత్‌సరఫరా నిలిపివేత

దుగ్గిరాల, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలగ్రామం చిలువూరులో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌సరఫరా శుక్రవారం నిలిపివేస్తున్నట్లు దుగ్గిరాల మండల విద్యుత్ ఏఈ గోపి తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని చిలువూరు, కేఅర్ కొండూరు, పెనుమూలి తదితర గ్రామాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వ్యవసాయ విద్యుత్ సరఫరా ఉండదని, రైతులు సహకరించాలని కోరారు.

7న ఆలయాల మూసివేత

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మంగళగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ఎగువ, దిగువ సన్నిధులతోపాటు ఉపాలయాలను మూసివేస్తున్నట్టు కార్యనిర్వహణాధికారి కే.సునీల్ కుమార్ తెలిపారు. 7న మధ్యాహ్నం ఒంటి గంటకు కవాట బంధనం చేసి, గ్రహణ శుద్ధి అనంతరం 8వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుంచి స్వామి వార్ల దర్శనానికి భక్తులను అనుమతించరని తెలియజేశారు.

ఉద్యమ్ వర్క్‌షాపు

మంగళగిరి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఉద్యమ్ వర్క్‌షాపు నిర్వహించారు. ఎంపీడీవో టీ.సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాపులో సుమారు వంద ఉద్యమ్ రిజిస్ట్రేషన్లను నమోదు చేశారు. జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఎ.జయలక్ష్మీ, ఐపీవో కే.నాగేంద్రబాబు, బ్యాంకు మేనేజర్లు, చిన్న తరహా పారిశ్రామిక వేత్తలు, మహిళా వీవోఏలు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో ఆస్వికాన్ వార్షిక సదస్సు

మంగళగిరి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఎయిమ్స్‌లోని సీఏఫ్‌ఎం డెమో హాల్లో గురువారం యాంటీ మైక్రో బయల్ స్టివార్డ్‌షిప్ ఇన్ ఇండియా, ఎయిమ్స్ క్లినికల్ మైక్రోబయాలజీ, జనరల్ మెడిసిన్ ఫార్మకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఆస్వికాన్-2025 ఏడో వార్షిక సదస్సు జరిగింది. డీఎంహెచ్‌వో డాక్టర్ కే.విజయలక్ష్మి సదస్సును ప్రారంభించారు. యాంటీబయాటిక్స్‌ను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా తీసుకుని, రెండు రోజులు వాడి ఆపేయడం వల్ల రెసిస్టెన్స్ డెవలప్ అవుతుందని, అత్యవసర పరిస్థితుల్లో వాడినప్పుడు పనిచేయవని అన్నారు. కార్యక్రమంలో ఎయిమ్స్ సీఏఫ్‌ఎం హెచ్‌వోడీ రాజీవ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయం

పెదనందిపాడు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని మండల అధ్యక్షుడు వెలగా గంగాధర్ అన్నారు. మండల పరిధిలోని వరగానిలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుపై మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, బండారు వెంకటరామయ్య, కొల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

● ప్రత్తిపాడు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రత్తి పంటలో రైతులు సస్యరక్షణా చర్యలు చేపట్టాలని కేంద్రీయ సస్యరక్షణా కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి కె వీరయ్య చౌదరి అన్నారు. మండల పరిధిలోని గొట్టిపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం సందర్భంగా ప్రత్తి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే

● 54 మందికి నేడు రెవెన్యూ కల్యాణమండపంలో అవార్డుల ప్రదానం

గుంటూరు(విద్య) సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల వివరాలను గురువారం ప్రకటించారు. గుంటూరు జిల్లాలో 18 మండలాలకు సంబంధించి మొత్తం 54 మందిని మొత్తం ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. సీహెచ్ మంజులాదేవి గ్రేడ్-2 హెచ్‌ఎం, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ శ్రామికనగర్ మంగళగిరి, బి.రాజీవ్‌రత్న గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్ నూతక్కి మంగళగిరి, ఎస్.శ్రీనివాసరావు గ్రేడ్-2 హెచ్‌ఎం ఎంపీఎల్‌హెచ్ఎస్, బీఆర్ నగర్ మంగళగిరి, ఈపూరి అరుణ గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్, చిర్రావూరు, తాడేపల్లి, కె.లాజర్‌బాబు గ్రేడ్-2 హెచ్‌ఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నేతాజీ నగర్ పొన్నూరు, వై.శేషతల్పసాయి గ్రేడ్-2 హెచ్‌ఎం జడ్పీహెచ్ఎస్ చింతలపూడి పొన్నూరు, తిరుమలేష్ గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్ తురకపాలెం గుంటూరు, ఎం.నాగేశ్వరరావు గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ ఎస్ కొలకలూరు తెనాలి, పోతులూరి విజయలక్ష్మీ, గ్రేడ్-2 హెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్ శేకూరు, కె శ్రీనివాసరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం ఎంపీపీఎస్ (బీసీ)పేరేచర్ల, బి.జగన్నాథనాయక్, పీఎస్ హెచ్‌ఎం ఏవీఆర్ రజకపేట తెనాలి, కొత్తపల్లి నాగజ్యోతి ఫిజిక్స్ అధ్యాపకురాలు, డైట్ బోయపాలెం తదితరులు అవార్డులకు ఎంపికయ్యారు. అదేవిధంగా జిల్లేపల్లి వెంకయ్య స్కూల్ అసిస్టెంట్(బీఎస్), జడ్పీహెచ్ఎస్ వెనిగండ్ల, హమెదున్నీసా స్కూల్ అసిస్టెంట్ (బీఎస్), ఎంపీయూపీ (ఉర్దూ)నులకపేట, మంగళగిరి, రామలీల తోట స్కూల్ అసిస్టెంట్ (బీఎస్), జడ్పీఎస్ఎస్ ప్లస్-2 కొర్నెపాడు, కొనికి శ్రీనివాసరావు, స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లిష్), జడ్పీహెచ్ఎస్ మామిళ్లపల్లి, అవనిగడ్డ వెంకటరెడ్డి స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిష్), జడ్పీహెచ్ఎస్, గొట్టిపాడు, గుడిపూడి సత్యనారాయణ స్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్, మందడం, సీహెచ్ ప్రమీలాదేవి స్కూల్ అసిస్టెంట్ (హిందీ), జడ్పీహెచ్ఎస్, కొండపాతూరు, శంకరమంచి వరలక్ష్మీ, స్కూల్ అసిస్టెంట్(హిందీ), కేవీఆర్ జడ్పీస్కూల్ తుళ్లూరు, సీహెచ్ శివశంకరెడ్డి, స్కూల్ అసిస్టెంట్(గణితం), కేసీహెచ్ కొత్తరెడ్డిపాలెం, కె.జయరావు స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ డైరెక్టర్), జడ్పీహెచ్ఎస్ కొర్రపాడు, ఎస్ వెంకటరెడ్డి స్కూల్ అసిస్టెంట్(పీఎస్), జడ్పీహెచ్ఎస్ వెనిగండ్ల, ఎస్కే సలీమ్ స్కూల్ అసిస్టెంట్(పీఎస్), జడ్పీహెచ్ఎస్ వెనిగండ్ల, కన్నెగంటి శ్రీనివాసరావు, స్కూల్ అసిస్టెంట్(సోషల్), జడ్పీహెచ్ఎస్ ఏటుకూరు, తోకల అంజనేయులు స్కూల్ అసిస్టెంట్(సోషల్), జడ్పీహెచ్ఎస్ ఉండవల్లి, ఆర్ విజయకుమారి స్కూల్ అసిస్టెంట్(తెలుగు), జడ్పీహెచ్ఎస్ దొప్పలపూడి పొన్నూరు, యు.రామాదేవి, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల చౌత్రా గుంటూరు తదితరులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.

సెకండరీగ్రేడ్ టీచర్స్ విభాగంలో..

షేక్ అబ్దుల్ హనీఫ్ ఎంపీపీఎస్ మేడికొండూరు, మందా శ్రీదేవి ఎంపీపీఎస్ స్వర్ణాంధ్రానగర్ గుంటూరు, ఎస్ కోటేశ్వరమ్మ, ఎంపీపీఎస్ దుగ్గిరాల, ఎండీ కరీముల్లా ఎంపీపీఎస్ ఈమని, ఎం మోహనకృష్ణ, ఎంపీపీఎస్ మోరంపూడి, పల్లెం సాంబశివరావు ఎంపీపీఎస్ వడ్డేశ్వరం, ఎ.హరివీరప్రసాద్ ఎంపీపీఎస్ జీఎంపీ కొలకలూరు, పి.శ్రీధర్, ఎంపీయూపీఎస్, లేమల్లెపాడు, డి.ఉమాదేవి, మోడల్ ప్రైమరీ స్కూల్ వల్ల భాపురం, దాసరి అలివేలు కుమారి, ఎంపీపీఎస్ కొల్లివర, పి.శ్రీనివాసమూర్తి ఎంపీపీఎస్ (ప్రైమరీ), వెజండ్ల, ఎంపీఎస్ లక్ష్మీకుమారి ఎంపీపీఎస్ (బీఎఫ్ఎస్), వేజండ్ల, ఎం జ్యోతి ఎంపీపీఎస్ (కాకుమాను), బి.కృష్ణకిషోర్, ఎంపీపీఎస్ దాసరిపాలెం, వి.వినోద్, ఎంపీపీఎస్ సరిపూడి మేడికొండూరు, ఎస్.కోటేశ్వరరావు, ఎంపీపీఎస్ రాయపూడి తుళ్లూరు, సీహెచ్ ఆదినారాయణ, ఎంపీపీఎస్ నెక్కల్లు, కె.సైదానాయక్, ఎంపీఎల్ (ఏపీఎస్పీ), మంగళగిరి, జి.సుందరరాజు, ఎంపీపీఎస్ చినకాకాని, కె.సుధారాణి, ఎంపీపీఎస్ వరగాని, పోషడపు స్వాతి, ఎంఈఎస్ చెంచుపేట తెనాలి, పి.రజియాబేగం, ఎంపీపీఎస్-74, చిన్నబజారు గుంటూరు, ఎ.నాగమణి ఎన్ఎస్ఎస్ఎం హెచ్ఎస్ తెనాలి, బి.సమత, ఎంపీపీఎస్ మోడల్‌స్కూల్, పుల్లడిగుంట తదితరులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు గుంటూరు నగరంలోని కల్టెరేట్ సమీపంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో అవార్డు ప్రదానం నిర్వహిస్తామని డీఈవో సీవీ రేణుక తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు ఉదయం 9గంటలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె సూచించారు.

కూటమి ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానం

● దానబోయిన సుందరరావు యాదవ్



భూలక్ష్మీని సన్మానిస్తున్న దానబోయిన సుందరరావు, మాధవరావు తదితరులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తుందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. ఏపీ స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్‌గా నియమితులైన తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీని బీసీ సెల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. భూలక్ష్మీ పార్టీ కోసం అంకితభావంతో అందించిన సేవలను గుర్తిస్తూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు వాకా మాధవరావు, నేతలు జొన్నాదుల బాలకృష్ణ, రుద్రు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, దానబోయిన రామారావు, మురళీ, తన్నీరు కృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.

యూరియా సక్రమంగా అందించాలి

● వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్‌చంద్

మంగళగిరి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా బస్తాలను సకాలంలో సక్రమంగా అందించాలని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ సూచించారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ బ్రాంచి కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. బ్రాంచి ఇన్‌చార్జి పనితీరుపై కిరణ్‌చంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్టు ఫిర్యాదులు ఉన్నాయని, పనితీరు మార్చుకోకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఎరువుల కోసం ఆందోళన చెందవద్దు

మంగళగిరి మండలంలో ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల వ్యవసాయశాఖ అధికారి శైలజారాణి స్పష్టం చేశారు. మండలంలో మొత్తం వ్యవసాయ ఉద్యాన పంటలు 9 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారని, 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇందుకు గాను ఇప్పటివరకు రైతులకు 810 మెట్రిక్ టన్నులు అవసరం వుండగా, 828 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.

రైతులకు యూరియా పంపిణీ

తాడేపల్లి (గుండిమెడ), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గుండిమెడలో రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు యూరియా, డిఏపి పంపిణీ చేశారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏవో శిరీష మాట్లాడుతూ యూరియా కొరత లేదని, మరలా శనివారం యూరియా సరఫరా జరుగుతుందని చెప్పారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు చిగురుపాటి సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వారి అభ్యున్నతికి అహర్నిశలూ కృషి చేస్తుందన్నారు.

సొసైటీల ద్వారా పంపిణీకి చర్యలు

● తెనాలి ఏడీఏ విజయబాబు

దుగ్గిరాల, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): చిన్న, సన్నకారు రైతులతోపాటు పెద్దరైతుల కూడా ఎరువులకు ఇబ్బంది పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ రూపొందిచామని తెనాలి ఏడీఏ (ఎఫ్ఏసీ), దుగ్గిరాల ఏవో ఆర్. విజయబాబు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో దుగ్గిరాల మండలంలోని చిలువూరు, పెదపాలెం, ఈమని తదితర గ్రామాల్లో పర్యటించారు.

● వట్టిచెరుకూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మోతాదుకు మించి యూరియా వినియోగం పైరుకు చేటుతో పాటు భూసారం పూర్తిగా పడి పోయే ప్రమాదం ఉన్నదని మండల వ్యవసాయ అధికారి చందోలు సునీత అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం యూరియా వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నైపుణ్య శిక్షణను రాజధాని యువత సద్వినియోగించుకోవాలి

తుళ్లూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను రాజధాని యువత సద్వినియోగం చేసుకోవాలి విజయవాడ ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీతో కలిసి రాజధాని ప్రాంత యువత, మహిళలకై ఉచిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచే పలు నైపుణ్యాలను ఉచితంగా అందించేందుకు సీఆర్డీఏ కృషి చేస్తోంది. ఈ శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత రవాణా సౌకర్యం, భోజన వసతి కల్పిస్తోంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం క్యాంపస్‌లో ఈ శిక్షణ జరుగుతోంది. ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని తరగతులకు హాజరు కావొచ్చని పేర్కొంది. పూర్తి వివరాలకు లైవ్‌లీహుడ్ స్పెషలిస్ట్ శంకర్‌ను 9848424207 నెంబరులో సంప్రదించవచ్చని కమిషనర్ కార్యాలయం తెలియజేసింది.

కోలాహలంగా వినాయక నిమజ్జనోత్సవం

● దొండపాడులో రూ.3లక్షలు పలికిన వినాయకుని లడ్డు



లడ్డూని దక్కించుకున్న నెల్లూరు హరేంద్రనాథ్ చౌదరి



తాడికొండలో నిమజ్జనానికి పయనమైన గణనాథుడు

తుళ్లూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు మండలం దొండపాడులో వినాయక నవరాత్రి ఉత్సవాలు కోలాహలంగా, వైభవంగా గురువారం సాయంత్రం జరిగాయి. డీడీసీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని విగ్రహం వద్ద లడ్డు వేలం పాట భక్తుల్లో ఆసక్తి కలిగించింది. ఈ వేలంలో నెల్లూరి హరేంద్రనాథ్ చౌదరి, సురేంద్రనాథ్ చౌదరి సోదరులు లడ్డూని రూ.3,10,116లకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయకుడిని మేళ తాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సాహంగా కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం గణనాథుని శోభాయాత్ర స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా, మొదటిసారి వేలంపాట నిర్వహించగా స్వా మి వారి లడ్డూ రికార్డు ధర పలికింది.

● తాడికొండ మండల పరిధి గ్రామాల్లో విశేష పూజలందుకున్న వినాయకుడి విగ్రహాలను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులు గురువారం కృష్ణమ్మ ఒడిలోకి చేర్చారు.

● పెదనందిపాడు మండల పరిధిలోని కొప్పర్రులో సీతారాముల కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గణనాథుడి గురువారం విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. సాయంత్రం గణనాథుడుని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామంలో కోలాటం నడుమ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.

● తాడేపల్లి టౌన్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోసుబొమ్మ సెంటర్ సీపీఎం ఆఫీస్ రోడ్డులో విఘ్నేశ్వర సేవాకమిటి ఆధ్వర్యంలో 2వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు ప్రారంభించారు.

మహిళలపై వివక్ష విడనాడాలి

● చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారి విజయలక్ష్మి

పెదనందిపాడు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మహిళలపై వివక్ష విడనాడాలని చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారి విజయలక్ష్మి అన్నారు. మండలపరిధిలోని వరగాని పీహెచ్‌సీ సబ్‌సెంటర్లో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆడపిల్లలను రక్షిద్దాం, ఆడపిల్లలను చదివిద్దాం కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మేజర్ అయిన తరువాత వివాహాలు జరిపించాలని వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చెన్నయ్య, సూపర్‌వైజర్ ఎండీ జరీనా, లావణ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగ భేదం చూప రాదు : సీడీపీవో అనురాధ

ఫిరంగిపురం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): లింగ భేదం చూపరాదని సీడీపీవో ఎం అనురాధ అన్నారు. గురువారం ఫిరంగిపురం మార్నింగ్ స్టార్ కళాశాలలో మిషన్ శక్తి సంకల్ప అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. లింగ సమానత్వం, ప్రధాన మంత్రి కౌశల్ యోజన గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, కళాశాల ప్రిన్సిపాల్ హరి ప్రసాదరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు హాజరయ్యారు.

మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



ఇబ్రహీంకు అభినందనలు తెలుపుతున్న కిరణ్‌చంద్, నేతలు

మంగళగిరి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కూటమి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ అన్నారు. ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీంను ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నేత మాదల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యడ్లపల్లికి ఘన సన్మానం

తాడికొండ(మోతడక)సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ యడ్లపల్లి సాంబశివరావును మోతడక సచివాలయ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుంటూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య మాట్లాడుతూ టీడీపీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తులకు గుర్తింపు ఎప్పుడు లభిస్తుందన్నారు. మోతడక గ్రామానికి రాష్ట్ర డైరెక్టర్ పదవి రావటంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఖాదీ అండ్ విలేజ్ అండస్ట్రీస్ కార్పొరేషన్ అభివృద్ధికి పాడుపడాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తలశిల ప్రసన్నకుమార్, గ్రామ ఉపసర్పంచ్ కంకణాల సీతారామయ్య, ఎంపీటీసీ కంచర్ల సాంబశివరావు, పొన్నెకల్లు సొసైటీ అధ్యక్షుడు ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుంటే సమ్మె

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకపోతే సమ్మెలోకి వెళతామని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే.సుబ్బరాయమ్మ హెచ్చరించారు. మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ మహాసభ కే.హేమలత అధ్యక్షతన గురువారం జరిగింది. సుబ్బరాయమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని వాపోయారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అంగన్‌వాడీలు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ యూనియన్ మంగళగిరి ప్రాజెక్టు గౌరవాధ్యక్షుడిగా వేముల దుర్గారావు, కార్యదర్శిగా కే.హేమలత, అధ్యక్షురాలిగా యూ.రుక్మిణి, కోశాధికారిగా సుజాతలను ఎన్నుకున్నారు.

అత్యవసర చికిత్స నిమిత్తం రూ.15 లక్షలు



వీరనాగులు కుమార్తెకు చెక్కును అందజేస్తున్న పిడుగు హరిప్రసాద్

మంగళగిరి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామానికి చెందిన టంకశాల వీరనాగులు ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుతున్నాడు. వీరనాగులుకు ఊపిరితిత్తుల మార్పిడి చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం కోరుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసి విన్నవించారు. స్పందించిన ఆయన వీరనాగులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 లక్షలను సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించారు. ఈ చెక్కును శాసనమండలి చీఫ్‌విప్ పిడుగు హరిప్రసాద్ గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వీరనాగులు కుమార్తెకు అందజేశారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి లక్ష్యం

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే కూటమి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ప్రజల్లో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారితో ప్రజలు, కూటమి నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పిలుపునిచ్చారు. మండలంలోని అనంతవరప్పాడు గ్రామ సెంటర్‌లోని స్టేజీలో గురువారం ఎమ్మెల్యే రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా వెంకటరావు, ఉప సర్పంచ్ ఎర్రగుంట్ల శేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు మర్రి సాంబశివరావు, లేమల్లెపాడు సొసైటీ అధ్యక్షుడు పాతూరి కృష్ణారావు, పత్తిపాడు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నార్నెబాబు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్లో నాడు - నేడు అవకతవకలపై నివేదిక పంపండి

అనంతవరప్పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో గత ప్రభుత్వంలో నాడు - నేడు కార్యక్రమం కింద నిర్మాణాల్లో అనేక అవకతవకలు జరిగాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో రామాంజనేయులు హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించారు. 'నాడు - నేడు'లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వస్తున్నాయని, మంజూరైన నిధుల, ఖర్చు చేసిన వివరాలతో కూడిన నివేదికను తక్షణమే తన కార్యాలయానికి పంపాలని హెచ్‌ఎం, విద్యాకమిటీ చైర్మన్ సభ్యులను ఆదేశించారు.

ఎస్ఆర్ఎంలో ఘనంగా గురుపూజోత్సవం

● పది మంది ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులు



హెచ్‌పీ తివారీ పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ అనిర్బన్ ఘోష్

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం సాయంత్రం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సెంటర్ (హైదరాబాద్) ప్రొఫెసర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవప్రదమైన అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న గురువులందరూ దేశభక్తి, ఆలోచనాత్మక పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. తన గురువైన డాక్టర్ ప్రఫుల్లచంద్ర రే జీవిత ప్రస్థానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ సీహెచ్ సతీశ్‌కుమార్, ఎస్ఆర్ఎం విద్యా సంస్థల రీసెర్చ్ (గ్రూప్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.నారాయణరావులు ప్రసంగించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఎస్ఆర్ఎం యాజమాన్యం బోధనలో రాణిస్తున్న పదిమంది ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులను ప్రకటించింది. వీఎస్‌రావు ఫౌండేషన్ ఏటా హెచ్‌పీ తివారీ పేరిట అందజేసే పురస్కారాన్ని అనిర్బన్ ఘోష్‌కు లభించింది. వీరందరికీ అవార్డు కింద రూ.50వేల నగదు పారితోషకం, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్‌కుమార్, హెచ్ఆర్ డైరెక్టర్ సామల ఐజక్, శివరంగన్, రేవతీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం

● దాతృత్వం చాటిన సమాచార కమిషనర్ సునీల్



ధనరాజ్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న సమాచార కమిషనర్ చావలి సునీల్

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి మృతి చెందగా, ఆ కుటుంబానికి సమాచార కమిషనర్ చావలి సునీల్ అండగా నిలిచారు. తన నెలవారీ వేతనం నుంచి మృతుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పుల్లేటికూరు గ్రామానికి చెందిన బి.ధనరాజ్ మంగళగిరిలోని సమాచార శాఖ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తూ గతేడాది నవంబరు 20న గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. ధనరాజ్‌కు 2024, మే 11న శృతితో వివాహమైంది. ధనరాజ్ మరణించిన నాటి నుంచి వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న సమాచార కమిషనర్ చావలి సునీల్ ధనరాజ్ కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడారు. భార్య శృతికి రూ.లక్ష ఆర్థికసాయాన్ని గురు వారం అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా వుంటామని హామీ ఇచ్చారు. కాగా, కొద్ది నెలల క్రితం తన వద్ద పనిచేసే డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబానికి కమిషనర్ సునీల్ రూ.4 లక్షలను సేకరించి అందజేశారు. అదే తరహాలో ప్రస్తుతం ధనరాజ్ కుటుంబానికి సాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీని సందర్శించిన విద్యార్థులు



వడ్లమూడి విజ్ఞాన్‌యూనివర్సిటీ సందర్శనలో రేవేంద్రపాడు హైస్కూల్ విద్యార్థులు

దుగ్గిరాల, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులోని జడ్పీహైస్కూల్ విద్యార్థులు వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. జిల్లా సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో విజ్ఞానయాత్రల్లో భాగంగా జరిగిన విశ్వవిద్యాలయ సందర్శనలో, వొకేషనల్ శిక్షకురాలు కల్యాణి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం బట్టి వెంకట కృష్ణారావు, పలువురు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది

మేడికొండూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థి దశలో వారిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కృషి ఎనలేనిదని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ చెప్పారు. మేడికొండూరు సమీపంలోని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. భవిష్యత్‌లో ఎదురయ్యే అవరోధాలను ఎదుర్కొంటూ ముందుకు నడిపే జ్ఞానాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు బోధనలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. కళాశాల అకడమిక్ డీన్ తిలక్‌బాబు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి బాటలు వేశారని తెలియజేశారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



అర్బన్ బ్యాంకు చైర్మన్‌గా పోటీ చేస్తా: మాజీ కౌన్సిలర్ రమేష్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అర్బన్ బ్యాంకు చైర్మన్ పదవికి తాను పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నానని మాజీ కౌన్సిలర్, టీడీపీ నాయకుడు గుమ్మడి రమేష్ చెప్పారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 7న 11మంది సభ్యుల ప్యానెల్‌తో తాను నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. కొంతమంది నేతలు కూటమి పార్టీలో చర్చలు జరుపుతున్నట్లు ప్రకటించడం సరికాదని, బ్యాంకు ఖాతాదారులు, సభ్యులు, కూటమి నాయకులు తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారని తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 16వ వార్డులో గురువారం స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పంపిణీ చేశారు. రేషన్ డీలర్ల అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సయ్యద్ అబ్దుల్లాను సత్కరించారు. పార్టీ నాయకులు ఖుద్దూస్, అనిత, త్రిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డులో వైద్య శిబిరం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 23వ వార్డులో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యేసుబాబు, డాక్టర్ రమేష్‌బాబు రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. షుగర్, బీపీ, మలేరియా, టైఫాయిడ్ రక్త పరీక్షలు చేశారు.

జీఎస్టీ తగ్గింపు రాహుల్ గాంధీ విజయం: అందే దిలీప్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయాలు కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ పోరాట ఫలితమేనని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అందే దిలీప్ గురువారం అన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0లో తగ్గింపులపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేసిన జీఎస్టీ లోప భూయిష్ట విధానమిన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు అమలు చేసిన జీఎస్టీతో దేశంలోని అనేకరంగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆరోపించారు.

పోలీసుల అదుపులో వ్యభిచార ముఠా

తెనాలి క్రైం, సెప్టెంబరు 04 (ఆంధ్రజ్యోతి): స్థానిక టౌన్ చర్చి ఎదురు సందులో ఓ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు గురువారం తెలిపారు. ఆ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న నర్రా గోపీ, సయ్యద్ ఆసియా, మరో విటుడు, విటురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఉమేష్‌చంద్ర వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి క్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దివంగత ఐపీఎస్ అధికారి ఉమేష్‌చంద్ర వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని గాంధీనగర్ షిరిడిసాయి వృద్ధాశ్రమం బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మాగాంధీ శాంతి వృద్ధాశ్రమం, రైల్వేస్టేషన్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉమేష్‌చంద్ర బంధుమిత్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

● లాయర్ విజయలక్ష్మి

తెనాలి క్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా సఖి వన్ స్టాప్ సెంటర్ చెందిన లాయర్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మిషన్ శక్తి సంకల్ప్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు పోక్సో చట్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులను కఠినంగా అణచివేయడానికే పోక్సో చట్టం అమలులోకి వచ్చిందన్నారు. సమస్యల్లో, చిక్కుకున్న వారు అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళ హెల్ప్‌లైన్ 181, సైబర్ నేరాల హెల్ప్‌లైన్ 1930 సమాచారం పొందవచ్చని వివరించారు. తెనాలి ప్రాజెక్టు అధికారి పి.విజయగౌరి, ప్రిన్సిపాల్ జి.విజయ్‌ప్రకాష్, సూపర్‌వైజర్లు సౌజన్యశ్రీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వేమారెడ్డి ట్రస్ట్ అధ్యక్షుడిగా సాంబిరెడ్డి ఎన్నిక

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): శ్రీయోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడిగా ఢాకా సాంబిరెడ్డి ఎన్నికయ్యారు. గంగానమ్మపేటలోని శశి వేదికలో గురువారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యదర్శిగా విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా వెంకటకృష్ణారెడ్డి, సభ్యులుగా చినకృష్ణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, వెంకటసత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు. పేదల సంక్షేమానికి, విద్య, వైద్యం కోసం సహకారం అందిస్తామని నూతన అధ్యక్షుడు చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న 20వేల మంది సామాజికవర్గం అభ్యున్నతికి పాటుపడతామన్నారు.

ఎఫ్‌డీవో కిరణ్ కుమార్‌కు పదోన్నతి


కిరణ్ కుమార్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మత్స్య కేంద్రంలో ఏడీవో లాబ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న పీఎం కిరణ్ కుమార్ పదోన్నతిపై జిల్లా మత్స్య శాఖ అధికారిగా గురువారం బదిలీపై వెళ్లారు. రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కిరణ్ కుమార్ జిల్లా మత్స్యశాఖ అధికారిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా బదిలీపై, పదోన్నతిపై వెళుతున్న జిల్లా మత్స్య శాఖ అధికారి కిరణ్ కుమార్‌ను నిడుబ్రోలు మత్స్య శాఖ అధికారి ఎండీ జైనుల్లా ఖాన్, జి.భాగ్యలత కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

జనసేన, టీడీపీ నేతలకు పదవులు


మధుబాబు, జాకీర్ హుస్సేన్, రత్నాకర శాస్త్రి


విజయ, మేకల రామయ్య యాదవ్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని జనసేన, టీడీపీ నేతలకు పదవులు లభించాయి. జనసేన నుంచి ముగ్గురు టీడీపీ నుంచి ఒక్కరు పదవులు పొందిన వారిలో ఉన్నారు. ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా దివ్వెల మధుబాబు నియమితులయ్యారు. ఆయన మండల పార్టీకి అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. ఏపీ స్టేట్ మైనారిటీస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా షేక్ జాకీర్ హుస్సేన్ నియమితులయ్యారు. నియోజకవర్గంలో జనసేన కోసం పని చేస్తున్నారు. మరో జనసేన నేత మాగంటి వెంకటసుబ్రహ్మణ్య రత్నాకరశాస్త్రి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. తమ నియామకానికి కృషిచేసిన మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్‌కు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నుంచి అంగలకుదురు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేస్తూ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నలుకుర్తి విజయ ఎంపికయ్యారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సహకారంతో పదవి అందుకున్నానని ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

విజయ ఎంపికపై హర్షం

నియోజకవర్గంలో టీడీపీ అభివృద్ధికి విశేష కృషిచేస్తున్న నలుకుర్తి విజయ డైరెక్టర్ పదవికి ఎంపిక కావడంపై ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ హర్షం తెలిపారు. అంగలకుదురు గ్రామ సర్పంచ్‌గా పని చేస్తున్న విజయ పార్టీలో పలు కార్యక్రమాలకు హాజరవుతూ వెన్నంటి ఉన్నారన్నారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆమె నియామకంపై పలువురు అభినందనలు తెలిపారు.

లైవ్ స్టాక్ ఏజెన్సీ సభ్యుడుగా మేకల రామయ్య

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పాలకవర్గ సభ్యుడిగా మేకల రామయ్య యాదవ్ నియమితుడు కావడంపై గురువారం పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. చేబ్రోలు మండలంలోని మంచాల గ్రామానికి చెందిన మేకల రామయ్య యాదవ్ జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. మేకల రామయ్య యాదవ్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పాలకవర్గ సభ్యులుగా నియమితులవడంపై కూటమి పార్టీల నాయకులు అభినందనలు తెలియజేశారు.

మార్కెట్ యార్డు చైర్మన్‌గా దుర్గాప్రసాద్


దుర్గాప్రసాద్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్‌గా జనసేన నాయకుడు తోట దుర్గాప్రసాద్‌ను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం రాష్ట్రంలోని 18 నియోజకవర్గాలలో మార్కెట్ యార్డులకు చైర్మన్‌లను ఖరారు చేసింది. పట్టణంలో జనసేన పార్టీ నేతగా చురుకుగా పనిచేస్తున్న ఆయనకు ఈ పదవి దక్కింది. చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడంతో వైస్ చైర్మన్ పదవి టీడీపీకి వస్తుందని ఆశిస్తున్నారు. డైరెక్టర్ల పదవులు కూడా ఖరారు అయ్యాక కొత్త కార్యవర్గం పదవీ బాధ్యతలు చేపట్టనుంది.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకుడిగా పనిచేస్తూ రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం ఆదర్శనీయమని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ఉపాధ్యాయులను సన్మానించారు. జేఎంజే మహిళ కళాశాలలో విద్యార్థినులు టీచర్లుగా పాత్ర పోషించి పాఠాలు బోధించారు. కరస్పాండెంట్ సిస్టర్ థెరీసమ్మ మాట్లాడుతూ, ప్రణాళికతో కష్టపడి పని చేస్తేనే విద్యార్థులు ఉన్నతస్థాయిని చేరతారన్నారు. ప్రిన్సిపాల్ శాంత, వైస్ ప్రిన్సిపాల్ రేజీలీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

● కొల్లిపర: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి అత్యంత గౌరవాన్ని తీసుకువచ్చినట్లు ఎంఈవో ఝాన్సీలత అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా గురుపూజోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ గ్రీటింగ్ కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యను అందించటం వలన ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.ధనలక్ష్మి, ఉపాధ్యాయులు రాము, వెంకాయమ్మ, శ్రీలక్ష్మి, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

● పెదకాకాని: వివా, వీవీఐటీయూ (వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ)లో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుకొండ సైనిక్ స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయుడు సి.అప్పల స్వామి, ఐఐటీ ముంబాయి విశ్రాంత అధ్యాపకుడు ప్రొఫెసర్ వి.గోవర్ధనరావు, వీవీఐటీ చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుకొండ సైనిక్ స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయుడు సి.అప్పల స్వామి, మరో ముఖ్య అతిథి ప్రొఫెసర్ వి.గోవర్ధనరావు, కోరుకొండ సైనిక్ స్కూల్ పూర్వపు విద్యార్థుల విభాగం సభ్యులు, వీవీఐటీ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, వివా ప్రిన్సిపాల్ సీహెచ్ సరళ, వివా డైరెక్టర్ కమాండర్ కె. శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అప్పలస్వామి, గోవర్ధన రావు, వాసిరెడ్డి విద్యాసాగర్ తదితరులు

వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవాలు


కొల్లిపరలో శ్రీ గణనాథుడిని ఊరేగిస్తున్న భక్తులు

కొల్లిపర, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకల్లో భాగంగా గురువారం గణేష్ నిమజ్జనోత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మండలంలో వల్లభాపురం, మున్నంగి, తూములూరు, కొల్లిపర, చక్రాయపాలెం తదితర గ్రామాల్లో వైభవంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రం కొల్లిపరలో బ్రహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని విగ్రహానికి పండితులు ఘనంగా పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఊరేగింపు నిర్వహించి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

● తెనాలి అర్బన్: రూరల్ మండలం కొలకలూరు బీసీ కాలనీలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు గురువారం ముగిశాయి. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉత్సవాల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 25ఏళ్లుగా అబ్బయ్య, అబ్బమ్మ, పేరంటాళ్లమ్మ గౌడసంఘం ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నారాయణ, పెదబాబు, సుమంత్, నరేష్, నరసింహారావు, హరికృష్ణ, ధర్మారావు, అజీజ్ పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: మండల పరిధిలోని చింతలపూడిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జనం గురువారం అట్టహాసంగా జరిగింది. కాకతీయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి గణనాథుడి విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించిన పూల వాహనంపై ప్రతిష్ఠించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు గణేష్ మండపంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రైలుపేటలో రెల్లి కమ్యూనిటీ ఆధ్వర్యంలో బాల గణేష్ మండపంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ మండపంలో ఏర్పాటు చేసిన 150 కిలోల మట్టి గణనాథుడు కాలింద మర్దన కృష్ణ అలంకారం ఆకట్టుకుంది.. పట్టణవాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ప్రత్యే పూజలు చేశారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా గురువారం 800 మందికి రెల్లి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిడుబ్రోలుకి చెందిన సుఖవాసి సుధీర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.


అన్నదానం చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి


ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై నిమజ్జనానికి తరలి వెళుతున్న చింతలపూడి గణనాథుడు

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే

● 54మందికి నేడు రెవెన్యూ కల్యాణమండపంలో అవార్డుల ప్రదానం

గుంటూరు(విద్య) సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల వివరాలను గురువారం ప్రకటించారు. గుంటూరు జిల్లాలో 18 మండలాలకు సంబంధించి మొత్తం 54 మందిని మొత్తం ఉపాధ్యాయులుగా ఎంపిక చేశా రు. సీహెచ్ మంజులాదేవి (మంగళగిరి), బి.రాజీవ్‌రత్న, నూతక్కి, ఎస్.శ్రీనివాసరావు, (మంగళగిరి) ఈపూరి అరుణ, చిర్రావూరు, కె.లాజర్‌బాబు (పొన్నూరు), వై.శేషతల్పసాయి, చింతలపూడి, తిరుమలేష్ (తురకపాలెం), ఎం.నాగేశ్వరరావు (కొలకలూరు), పోతులూరి విజయ లక్ష్మీ (శేకూరు), కె శ్రీనివాసరావు, (పేరేచర్ల), బి.జగన్నాథనాయక్ (తెనాలి), కొత్తపల్లి నాగజ్యోతి (డైట్ బోయపాలెం) తదితరు లు అవార్డులకు ఎంపికయ్యారు. అదేవిధంగా జిల్లేపల్లి వెంకయ్య స్కూల్ అసిస్టెంట్ (బీఎస్), జడ్పీహెచ్ఎస్ వెనిగండ్ల, హమెదున్నీసా స్కూల్ అసిస్టెంట్ (బీఎస్), ఎంపీయూపీ (ఉర్దూ) నులకపేట, మంగళగిరి, రామలీల తోట స్కూల్ అసిస్టెంట్ (బీఎస్), జడ్పీఎస్ఎస్ ప్లస్-2 కొర్నెపాడు, కొనికి శ్రీనివాసరావు, (మామిళ్లపల్లి), అవనిగడ్డ వెంకటరెడ్డి (గొట్టిపాడు), గుడిపూడి సత్యనారాయణ (మందడం) సీహెచ్ ప్రమీలాదేవి (కొండపాటూరు) శంకరమంచి వరలక్ష్మీ (తుళ్లూరు), సీహెచ్ శివశంకరెడ్డి, (కొత్తరెడ్డిపాలెం), కె. జయరావు (కొర్రపాడు), ఎస్ వెంకటరెడ్డి (వెనిగండ్ల), ఎస్కే సలీమ్ (వెనిగండ్ల), కన్నెగంటి శ్రీనివాసరావు (ఏటుకూరు), తోకల ఆంజనేయులు (ఉండవల్లి), ఆర్.విజయకుమారి (దొప్పలపూడి), యు.రామాదేవి, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల చౌత్రా గుంటూరు తదితరులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.

సెకండరీగ్రేడ్ టీచర్స్ విభాగంలో..

షేక్ అబ్దుల్ హనీఫ్ ఎంపీపీఎస్ (మేడికొండూరు), మందా శ్రీదేవి (స్వర్ణాంధ్రానగర్), ఎస్ కోటేశ్వరమ్మ, (దుగ్గిరాల), ఎండీ కరీముల్లా (ఈమని), ఎం మోహన కృష్ణ (మోరంపూడి), పల్లెం సాంబశివరావు (వడ్డేశ్వరం), ఎ.హరివీరప్రసాద్ (కొలకలూరు), పి.శ్రీధర్, (లేమల్లెపాడు), డి.ఉమాదేవి (వల్లభాపురం), దాసరి అలివేలు కుమారి (కొల్లిపర), పి.శ్రీనివాసమూర్తి (వేజెండ్ల), ఎంపీఎస్ లక్ష్మీకుమారి (వేజెండ్ల), ఎం జ్యోతి (కాకుమాను), బి.కృష్ణకిషోర్, దాసరిపాలెం, వి.వినోద్, సరిపూడి, ఎస్.కోటేశ్వరరావు, రాయపూడి, సీహెచ్ ఆదినారాయణ, నెక్కల్లు, కె.సైదా నాయక్, మంగళగిరి, జి.సుందరరాజు, చినకాకాని, కె.సుధారాణి, వరగాని, పోషడపు స్వాతి, చెంచుపేట తెనాలి, పి.రజియాబేగం, చిన్నబజారు గుంటూరు, ఎ.నాగమణి తెనాలి, బి.సమత, పుల్లడిగుంట ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు గుంటూరు నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని రెవె న్యూ కల్యాణ మండపంలో అవార్డు ప్రదానం నిర్వ హిస్తామని డీఈవో సీవీ రేణుక తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు ఉదయం 9గంటలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె సూచించారు.

ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

● ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ అన్నారు. ఏపీటీఎఫ్ కార్యాలయంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఖుద్దూస్ మాట్లాడుతూ బకాయిపడిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని కోరారు. పీఆర్సీ కమిషన్ ఆలస్యం అయితే 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. జిల్లా కార్యదర్శి గడ్డిపాటి శివరామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. అసెస్మెంట్ పుస్తకాలను రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు. జూన్ నెలలో బదిలీలు అయినా రిలీవ్ కానీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయడానికి కొత్తగా ఎన్నికైన డీఎస్సీ ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలలకు కేటాయించి, బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై ఏపీటీఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ నాయకులు కిషోర్, ఏ శ్రీనివాసరావు, బాలకృష్ణ, నాయక్, రమేష్, జె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల నిరసన

పెదకాకాని, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ ఆధ్వర్యంలో పెదకాకాని సచివాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ అన్ని రకాల నిత్యవసర సరుకులు పెరిగాయని, పెరిగిన ధరలకు అనుకూలంగాగ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిసెంబరు 31వ తేదీ నుంచి ఐదు రోజులపాటు విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.ఆదిలక్ష్మి, ఎన్.రాయలమ్మ, ఎస్.జైపాల్, పి.లింగమ్మ దితరులు పాల్గొన్నారు

యూరియాపై ఆందోళన వద్దు: ఏడీఏ

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రైతులు యూరియాపై ఆందోళన చెందవద్దని ఏడీఏ వీ రామకోటేశ్వరి తెలిపారు. వెల్లలూరు, బ్రాహ్మణకోడూరు గ్రామాల్లో గురువారం యూరియా వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ ఇప్పటి వరకు పొన్నూరు మండలానికి 3127 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మరో 518 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఈ నెల 6 నుంచి 15వ తేదీ లోపు రైతులకు అవసరపడ యూరియా వ్యాగన్లు వస్తున్నట్లు చెప్పారు.


సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి

పేదల వైద్యానికి ప్రభుత్వం ఆపన్నహస్తం

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

● 15మందికి రూ.10 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పేదల వైద్య చికిత్స కోసం కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం 15 మందికి వైద్య చికిత్సకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.10,08,094 చెక్కులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ, సహాయనిధి కోసం దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి ఆదుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహ్మద్ ఖుద్దూస్, రావి చిన్ని, జొన్నాదుల మహేష్, మంగమూరి హరిప్రసాద్, సీతారామయ్య, నలుకుర్తి విజయ్, వసంతం అశోకవర్ధన తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు క్రైస్తవ సమాజంపై చిన్న చూపులేదు

● ప్రొఫెసర్ డాక్టర్ జోసఫ్ ప్రకాష్ మోసిగంటి

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్రైస్తవ సమాజంపై చిన్న చూపు లేదని, వైసీపీ మాయలో పడవద్దని జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ జోసఫ్ ప్రకాష్ మోసిగంటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది పైనే క్రైస్తవ సమాజం ఉందన్నారు. క్రైస్తవ సమాజానికి అందుబాటులో ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కి చైర్మన్‌ను నియమించమని అడగామని తెలిపారు. కానీ కొంత మంది వైసీపీ నాయకులు పనిగట్టుకొని 19 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు. కానీ క్రైస్తవ కార్పొరేషన్‌కు చైర్మన్లు నియమించలేదని చంద్రబాబుకు క్రైస్తవ సమాజంపై చిన్న చూపు ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది అవాస్తవమన్నారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి రెండు సంవత్సరాల తరువాతనే చైర్మన్‌ను ప్రకటించిన విషయం గుర్తుచేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల లోపే క్రైస్తవ సమాజానికి ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి పాస్టర్ల లైసెన్స్ కాలపరిమితి జీవిత కాలం ఉండే దానిని మూడు సంవత్సరాలకు అన్యాయంగా కుదిస్తే దానిని చంద్రబాబు 10 సంవత్సరాల కాల పరిమితికి పెంచారన్నారు. జిల్లాలో సెమీ క్రిస్మస్ వేడుకలు చేసుకోవడానికి జగన్ రెడ్డి రూ. 30,000 ఇస్తే చంద్రబాబు రూ.లక్షకు పెంచారన్నారు. అర్చకులు, ఇమాములకు ఇచ్చినట్లే గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏడు నెలల పాస్టర్ల గౌరవ వేతనాన్ని 30 కోట్లు చర్చి ఖాతాల్లో జమ చేశారని కొనియాడారు. క్రైస్తవ శ్మశాన వాటికలకు స్థల సేకరణ కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 98 శాతం క్రైస్తవులు జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తే క్రైస్తవులకు న్యాయం చేయకపోగా అన్యాయం చేశారని ఆరోపించారు. క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్‌గా సమర్థవంతమైన వారిని చైర్మన్‌గా నియమించేందుకు కొంత సమయం పడుతుందన్నారు.

వెయ్యి కిలోల రేషన్ బియ్యం పట్టివేత

తెనాలి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): చౌకధరల దుకాణాలు, లబ్ధిదారుల దగ్గర నుంచి పీడీఎస్ రైస్ సేకరించి నల్ల బజార్‌కు తరలించే వ్యక్తిని తెనాలి టూ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. గంగామ్మపేటలో నంబూరు శివసత్య సాయి గణేష్ అనే వ్యక్తి పేదల బియ్యాన్ని సేకరించి, నల్ల బజారుకు తరలించేందుకు సిద్ధంగా ఉంచారన్న సమాచారం రావటంతో టూ టౌన్ సీఐ రాములు నాయక్, రెవెన్యూ సిబ్బంది గురువారం తెల్లవారు జామున దాడి చేసి వెయ్యి కిలోల బియ్యాన్ని పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదుచేసి, కోర్టుకు హాజరుపరిచినట్లు, పట్టుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్టు సీఐ చెప్పారు.

మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా ఓనం పండుగ

తెనాలి అర్బన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి స్కూల్‌లో గురువారం ఓనం పండుగ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హాజరై నృత్యాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణాన్ని పూలతో అలంకరించారు. ప్రిన్సిపాల్ జేమ్స్ మోర్లే జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభించారు. ఓనం పండుగ ఐక్యత, ఆనందం, స్నేహ భావాలకు ప్రతీక అని, సంప్రదాయాలను కాపాడుకోవడానికి, కొత్తతరాలను పరిచయం చేయడానికి అవసరమన్నారు. పండుగ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు పలు నృత్యాలతో అలరించారు.

స్వచ్ఛ సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● ఎంపీడీవో విజయలక్ష్మి


చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని అత్తోటలో స్వచ్ఛ సంపద తయారీ కేంద్రంలో ఆమె తనిఖీ నిర్వహించారు. పంచాయతీ సిబ్బందికి స్వచ్ఛ సంపద తయారీపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రోడ్ల పక్కన చెత్త లేకుండా చూచుకోవాలన్నారు. స్వచ్ఛత, పరిశుభ్రత ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని తగిన జాగ్రత్తగా ఉండాలన్నారు. కాల్వల్లో మురుగునీరు తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పారిశుధ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



